


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 298 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 4 జూలై 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :298 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA FRI 4 JULY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur








# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 298 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 4 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :298 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA FRI 4 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## అరెస్ట్ ఎప్పుడు చేస్తారు? ఎదురుచూస్తున్నా... ప్రభుత్వానికి పేర్ని నాని సవాల్



- తన అరెస్ట్‌పై వస్తున్న వార్తలను ఖండించిన మాజీ మంత్రి పేర్ని నాని
- ఎఫ్ఐఆర్ లేకుండా అరెస్ట్ ఎలా చేస్తారో చూస్తానంటూ వ్యాఖ్య
- దమ్ముంటే అరెస్ట్ చేయాలని ప్రభుత్వానికి బహిరంగ సవాల్
- ఇదంతా ప్రభుత్వ డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనని ఆరోపణ
- నా అరెస్ట్‌తోనే మంత్రి కొల్లు రవీంద్రకు ఆనందం అంటూ విమర్శ
- చట్టపరంగా ఎదుర్కొంటా, పారిపోయే ప్రసక్తే లేదని స్పష్టం

వివరాలు 11లో..

# కుప్పంకు ఎయిర్ పోర్టు రానుంది..

## నియోజకవర్గంలో అన్నీ ఏసీ బస్సులే తిప్పుతాం

- కుప్పం నియోజకవర్గ కార్యకర్తలతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం
- సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచారంపై కేడర్‌కు దిశానిర్దేశం
- పనులు చేయడమే కాదు, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడం కూడా ముఖ్యం అని స్పష్టీకరణ
- టీడీపీకి నిజమైన బ్రాండ్ కార్యకర్తలేనని, వారి వల్లే పార్టీ నిలబడుతుందని వెల్లడి
- ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకునే నాయకులను ఉపేక్షించేది లేదని తీవ్ర హెచ్చరిక
- కుప్పంలో అన్నీ ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు తిప్పుతామని హామీ




పెన్ పవర్ డెస్క్:ప్రభుత్వ పరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ఎంత ముఖ్యమో, వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పాలనతో పాటు పార్టీ కార్యక్రమాలకు తాను సమాన ప్రాధాన్యత ఇస్తున్నానని, ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు కూడా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుప్పం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు."సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచారం" అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని, దీని ద్వారా ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని చంద్రబాబు తెలిపారు. "అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే, ఆ టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే. నేతలు అటూ ఇటూ మారుతున్నారేమో కానీ, కార్యకర్తలే శాశ్వ తంగా ఉంటారు" అని అన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్లలో కోతలు విధించారని, కానీ తాము అర్హులం దరికీ పెన్షన్లు అందిస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్టు చంద్రబాబు వెల్లడించారు. భవిష్యత్తులో కుప్పంకు ఎయిర్‌పోర్ట్ రానుందని, నియోజకవర్గంలో కేవలం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులే నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 100 శాతం సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలని, మల్లప్పకొండ వంటి ప్రాంతాలను

వివరాలు 11లో..

## చికాగోలో కాల్పుల కలకలం.. నలుగురి మృతి, 14 మందికి గాయాలు



- అమెరికాలోని చికాగోలో దారుణమైన కాల్పుల ఘటన
- కారులో వచ్చిన దుండగులు గుంపుపై కాల్పులకు తెగబడ్డారు
- ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి
- మరో 14 మందికి తీవ్ర గాయాలు, ముగ్గురి పరిస్థితి విషమం
- నిందితుల కోసం గాలిస్తున్న పోలీసులు, దర్యాప్తు ముమ్మరం

వివరాలు 11లో..

## భారత్‌లో 2,500 పార్టీలు ఉన్నాయి... ప్రధాని మోదీ చెప్పగానే ఆశ్చర్యపోయిన ఘనా ఎంపీలు



- ఆఫ్రికా దేశం ఘనాలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- దేశ అత్యున్నత పురస్కారంతో ప్రధానికి ఘన సత్కారం
- ఘనా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగం
- ఆఫ్రికా అభివృద్ధికి భారత్ తోడ్పాటునందిస్తుందని హామీ
- ముప్పై ఏళ్ల తర్వాత ఘనా వెళ్లిన భారత ప్రధానిగా గుర్తింపు

వివరాలు 11లో..

## ఏడాది పాలనపై ఉత్సాహంగా జనంలోకి.. 'తొలి అడుగు'తో ముందుకెళుతున్న కూటమి

- రాష్ట్రవ్యాప్తంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం
- ఇంటింటికీ వెళుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు
- ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, ప్రజల సమస్యల స్వీకరణ
- 'తల్లికి వందనం' వంటి పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన
- ఏడాది పాలన విజయాలను ప్రజలకు చేరవేసే బృహత్తర ప్రయత్నం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా, తెలుగుదేశం పార్టీ 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నిన్న ప్రారంభమైన ఈ కార్యక్రమం, రెండో రోజైన గురువారం కూడా రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ,

వివరాలు 11లో..



## పోలవరం వద్ద గోదావరి ఉగ్రరూపం... నీట మునిగిన ఆలయ మార్గం

- ఎగువ వర్షాలతో పోలవరం ప్రాజెక్టు వద్ద పెరుగుతున్న గోదావరి
- 48 గేట్ల ద్వారా లక్ష క్యూసెక్కులకు పైగా నీటి విడుదల
- నీట మునిగిన మహానందీశ్వర ఆలయానికి వెళ్లే దారి
- స్పిల్‌వే ఎగువన 27 మీటర్లు దాటిన నీటిమట్టం
- ముంపునకు గురవుతున్న పోలవరం, గూటాల మధ్య ఇసుక తిన్నెలు

పెన్ పవర్ డెస్క్:ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ప్రవాహం క్రమంగా పెరుగుతుండటంతో ప్రాజెక్టు వద్ద నీటిమట్టం గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద ఎగువన నీటిమట్టం 27.230 మీటర్లకు చేరగా, దిగువన 18 మీటర్లుగా నమోదైంది. పెరుగుతున్న వరదను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రాజెక్టుకు చెందిన 48 గేట్లను

వివరాలు 11లో..



## ఆకస్మిక మరణాలకు టీకాలకు సంబంధం లేదు



- కొవిడ్ టీకాలపై ఆందోళన.. స్పందించిన ఎయిమ్స్, సీరమ్ ఇన్‌స్టిట్యూట్
- కర్ణాటక సీఎం వ్యాఖ్యలతో మొదలైన చర్చ
- టీకాలు తీసుకున్నవారికే గుండెపోటు ముప్పు తక్కువన్న ఎయిమ్స్
- ఐసీఎంఆర్, కేంద్ర ప్రభుత్వ అధ్యయనాల్లోనూ ఇదే విషయం వెల్లడి

పెన్ పవర్ డెస్క్:కొవిడ్-19 టీకాల భద్రతపై మరోసారి తలెత్తిన సందేహాలను వైద్య నిపుణులు, టీకా తయారీ సంస్థలు ఖండించాయి. ఇటీవలి కాలంలో సంభవిస్తున్న ఆకస్మిక మరణాల, గుండెపోటులకు వ్యాక్సిన్‌లకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశాయి. ఈ విషయంలో భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్), ఎయిమ్స్ ఆధ్వర్యంలో జరిగిన

వివరాలు 11లో..

## కరేడు భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

- నెల్లూరు జిల్లా కరేడు రైతుల ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు
- ఇండోసోల్ సోలార్ ప్లాంట్ కోసం భూసేకరణపై పీసీసీ చీఫ్ షర్మిల ఆగ్రహం
- గ్రామ సభలు లేకుండా నోటిఫికేషన్ ఇవ్వడం నియంతృత్వ పోకడ అని విమర్శ
- మూడు పంటలు పండే భూములను లాక్కోవద్దని ప్రభుత్వానికి డిమాండ్
- భూసేకరణ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని షర్మిల హెచ్చరిక

వివరాలు 11లో..



## "నేను తప్పు చేయలేదు".. సిట్ కస్టడీకి వెళ్తూ జైలు వద్ద చెవిరెడ్డి కేకలు

- లిక్కర్ కేసులో మూడో రోజు సిట్ కస్టడీకి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
- జైలు నుంచి తరలిస్తుండగా "నేను తప్పు చేయలేదు" అంటూ కేకలు
- తనపై అక్రమంగా కేసులు బనాయించారని ఆరోపణ
- విచారణకు చెవిరెడ్డి సహకరించడం లేదని వార్తలు
- ఆయనతో పాటు వెంకటేష్ నాయుడిని కూడా ప్రశ్నిస్తున్న సిట్

వివరాలు 11లో..



## భారత్ దెబ్బకు చైనాపై నమ్మకం పోయిందా? అగ్రరాజ్యం బాట పట్టిన పాక్

- అమెరికా పర్యటనలో పాకిస్థాన్ ఎయిర్‌ఫోర్స్ చీఫ్
- కొద్ది రోజుల క్రితమే అమెరికాకు వెళ్లి వచ్చిన పాక్ ఆర్మీ చీఫ్
- చైనా ఆయుధ వ్యవస్థలపై సన్నగిల్లిన నమ్మకమే కారణం
- 'ఆపరేషన్ సిందూర్' సమయంలో విఫలమైన చైనా రాడార్లు
- అమెరికా నుంచి ఎఫ్-16 జెట్లు, క్షిపణుల కొనుగోలుకు ప్రయత్నాలు
- అగ్రరాజ్యంతో రక్షణ బంధాన్ని బలోపేతం చేసుకోవడమే లక్ష్యం



పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్ ఉన్నత సైనికాధికారులు వరుసగా అమెరికా పర్యటనలకు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవలే పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ అమెరికాలో పర్యటించి రాగా, ప్రస్తుతం పాక్ ఎయిర్‌ఫోర్స్ చీఫ్ జహీర్ అహ్మద్ బాబర్ సిద్ధు అగ్రరాజ్యం బాట పట్టారు. చైనా నుంచి కొనుగోలు చేసిన ఆయుధ వ్యవస్థల పనితీరుపై తీవ్ర అనుమానాలు తలెత్తిన నేపథ్యంలో అమెరికాతో రక్షణ సంబంధాలను తిరిగి బలోపేతం చేసుకునేందుకే ఈ పర్యటనలు జరుగుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవల 'ఆపరేషన్ సిందూర్' పేరిట భారత్ ప్రయోగించిన క్షిపణులను గుర్తించడంలో గానీ, అడ్డుకోవడంలో

వివరాలు 11లో..

## కాకినాడలో జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ పోటీలు

- ఆగస్టు 1 నుంచి 12వ తేదీ వరకు : సక్రమ ఏర్పాట్లకు కలెక్టర్ షణ్మోహన్ ఆదేశాలు



**కాకినాడ, జూలై 3 పెన్ పవర్ :** కాకినాడలో ఆగస్టు 1 నుండి 12వ తేదీ వరకు జరిగే జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ పోటీలకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లో కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఆధ్వర్యంలో రెవెన్యూ, క్రీడాభివృద్ధి, వైద్య ఆరోగ్యం, మున్సిపల్ కార్పొరేషన్, ఆర్ అండ్ బి, ఏపీ ఈపీడీసీఎల్, హాకీ ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోటీలు కాకినాడ క్రీడా మైదానం ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్ లో జరగనున్నాయని, దేశంలోని 29 రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది క్రీడాకారులు, 200 మంది సహాయక సిబ్బంది పాల్గొనను న్నారని తెలిపారు. పోటీలు ఘనంగా జరగడానికి అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.వసతి, భోజనం, తాగు నీరు, పారిశుద్ధ్యం వంటి అంశాల్లో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాలని సూచించారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు

## గండి పోచమ్మ ఆలయాన్ని చుట్టుముట్టిన గోదావరి వరద నీరు

### అమ్మవారి పాదాల వరకు చేరిన వరద-భక్తులకు దర్శనాలపై నిషేధం...

### తాత్కాలికంగా ఆలయ దర్శనాలకు విరామం :ఆలయ నిర్వాహకుల విజ్ఞప్తి





**దేవీపట్నం,పెన్ పవర్,జూలై3 :** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని దేవీపట్నం మండల పరిధిలో గొందురు గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గండి పోచమ్మ తల్లి ఆలయం వద్ద గోదావరి నదిలో వరద ఉధృతి తీవ్రమవుతోంది.నదిలో ఎగువ ప్రాంతాల నుంచి భారీగా నీరు విడుదల కావడంతో వరద ఉధృతి మరింత పెరిగి,ఆలయం చుట్టూ పూర్తిగా నీరు చుట్టుముట్టిన పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు, ఆలయ అధికారులు సందర్శించారు. భక్తులు ఆలయ దర్శనానికి తాత్కాలికంగా రావొద్దని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.వరద నీరు ప్రస్తుతం అమ్మవారి పాదాల వద్దకు చేరుకుందని వారు తెలిపారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే ఈ కాలంలో ఇలా వరదలు తాకడం అరుదైనదని స్థానికులు చెప్పారు.అలాగే,గోదావరి పరివాహక ప్రాంతాల్లోని గ్రామస్థులు,భక్తులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో తాత్కాలిక వసతి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత విభాగాల సమీక్ష సమావేశాల్లో నిర్ణయించారు.ప్రస్తుతం ఆలయం పూర్తిగా నీటిలో మునిగిపోయిన స్థితిలో ఉండటంతో,అధికారులు ప్రజలను రక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తున్నారు. వరద తగ్గే వరకు ఆలయ దర్శనాలు నిలిపివేయనున్నట్లు దేవస్థానం నిర్వాహకులు స్పష్టం చేశారు.



## తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా

# సాగు, త్రాగు నీటి విడుదల



**తాళ్ళపూడి, పెన్ పవర్, జూలై 3 :** గురువారం తాడిపూడి గ్రామంలో గోదావరికి పూజలు నిర్వహించి సారె సమర్పించి పంపు నంబర్-1 ను మంత్రి నిమ్మల రామా నాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూ తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా తూర్పు గోదావరి, ఏలూరు జిల్లాలలోని 14 మండలాల్లోనీ 130 గ్రామాల్లో స్వయం ప్రవాహం ద్వారా మొదటి దశలో లక్షా 38 వేల ఎకరాలు, రెండవ దశలో 68,600 ఎకరాల ఆయ కట్టుకు సాగు నీరు అందనుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా తాడిపూడిలో ఎత్తిపోతల పథకంలోని పంపును ప్రారంభించడం ద్వారా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం సాయంత్రం సాగు నీటిని విడుదల చేశారు.

తాడిపూడి ఎత్తిపోతల పథకంలోని 8 పంపుల ద్వారా గోదావరిలోని నీటిని ఎత్తి తాడిపూడి కాలువలో పోస్తారు. తద్వారా ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 1,57,000 ఎకరాల ఆయకట్టుకు ఈ ఖరీఫ్ సీజన్ లో సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. అదే సమయంలో 5,40,000 జనాభాకు త్రాగునీరు సరఫరా చేయుటకు ప్రతిపాదించినట్లు తెలియ చేశారు.అంతకు ముందు తాడిపూడి ఎత్తిపోతల పథకం పంపును ప్రారంభించడానికి వచ్చిన మంత్రికి పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నీటి విడుదల కార్యక్రమంలో భాగంగా మంత్రి గోదావరి మాతకు పూజలు నిర్వహించి సంప్రదాయబద్ధంగా తరువాయి 4లో..

## ఏలేరు రిజర్వాయర్‌కు గ్రహణం పట్టింది





- ప్రాజెక్ట్ నిర్వహణకు 103 మంది సిబ్బంది కావాలి
- విధుల్లో 33 మంది మాత్రమే, ఇంకా 70 మంది అత్యవసరం
- చిట్టడవిలో, చిమ్మ చీకట్లో బిక్కు బిక్కుమంటూ ఒకే ఒక్కడు విధుల నిర్వహణ
- సిబ్బంది లేమి, పర్యవేక్షణ లోపంతో బ్రష్టు పట్టిన ప్రాజెక్టు నిర్వహణ

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 3 :** మేజర్ ప్రాజెక్టులలో ఒకటైన ఏలేరు రిజర్వాయర్ కు గ్రహణం పట్టినట్లు ఉంది. ఎక్కడ చూసినా అడవిని తలపించే రీతిలో పెద్ద పెద్ద చెట్లు రిజర్వాయర్ గట్లను సైతం ఆక్రమించాయి. వై ఆర్ పి రోడ్లు శిథిలమయ్యాయి. తుప్పలు రహదారులను కమ్మేసాయి. విద్యుత్ స్తంభాలు చాలా మటుకు దెబ్బతిన్నాయి. ఏ ఒక్క విద్యుత్ స్తంభానికి లైట్ అనేది లేదు. విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. ట్రాన్స్ఫార్మర్ పాడైపోవడంతో మొత్తానికి రిజర్వాయర్కు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు చీకటి కమ్మేసింది. స్పిల్ వే రెగ్యులేటర్ గేట్ల వద్ద తరువాయి 4లో..

## కూటమి ఏడాది పలనలో అభివృద్ధి, సంక్షేమం ప్రాధాన్యత



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 3 :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికి తిరిగి అభివృద్ధి, సంక్షేమం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ అన్నరు. మండలంలోని తొండవరం, వెన్నపువారి కాలనీలో గురువారం జరిగిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఇంటింటికి వెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం కరపత్రాలను అందచేసారు. రానున్న నాలుగేళ్ళ పాలనలో మరిన్ని అభివృద్ధికి ప్రాధాన్యతన ఇస్తుందన్నారు. ప్రజల నుండి కూటమి ఏడాది సుపరిపాలనపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లో పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం పి.గన్నవరం నియోజకవర్గ కోకన్వీనర్స్ మోకా ఆనంద సాగర్, గూడాల ఫణి, రవణం రాము, పెదపూడి శ్రీ నివాసరావు, చిన్నం బాలవిజయరావు, నాగాబత్తుల సుబ్బారావు, మంద రాజేష్, ఏడిద నాగబాబు, పితాని కేశవ, దాసరి చిన్నా, పళ్ళ శ్రీ నివాసరావు, కొప్పినీడి ఈశ్వరరావు, కాప నాగభూషణం, తొండవరం గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పెచ్చెట్టి దుర్గాప్రసాద్, నాగళ్ల వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొంగి ప్రవహిస్తున్న పెద్దేరు



**వై రామవరం, పెన్ పవర్,జూలై 3 :** మండలంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెద్దేరు పొంగి ప్రవహిస్తుంది. కొన్ని రోజులుగా ఏజెన్సీ జిల్లాలో కురుస్తున్న వర్షాలకు కొండ కాలువలు, సెలయేర్లు పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలో ఉన్న కన్నేరు, పెద్దేరు, దుమ్మ కొండ కాలువ, గురమంద కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయని స్థానికులు అంటున్నారు. గురువారం మధ్యాహ్నం నుండి వర్షం తగ్గుముఖం పట్టిందని తెలిపారు.

## ఒక విద్యార్థి.. ఒక టీచర్ కథనానికి పెన్ పవర్‌లో విశేష స్పందన

పెన్ పవర్ EXCLUSIVE ప్రత్యేకం

### ఆర్యవటం ఫౌండేషన్ స్కూల్ పునరుజ్జీవానికి అధికారులు, గ్రామస్థులు ఏకమయ్యారు



**కాజులూరు,జూలై 3 పెన్ పవర్ :** కాజు లూరు మండలంలోని ఆర్యవటం గ్రామంలో ఉన్న వందేళ్ల చరిత్ర కలిగిన ఫౌండేషన్ స్కూల్ స్థితిగతులపై పెన్ పవర్ దిన పత్రికలో గురువారం ప్రచురిత మైన "ఒక విద్యార్థి.. ఒక టీచర్" శీర్షిక కథనం గొప్ప చైతన్యం కలిగించింది. ఈ కథనం ముదావహ స్పందనను తెచ్చి, గ్రామం మొత్తం కలిసికట్టుగా ఆ పాఠశాల పునరుజ్జీవానికి ఉద్యమబాట పట్టేలా చేసింది. ఈ కథనం ప్రభావంతో కాజులూరు మండల తరువాయి 6లో..

## వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకే ఆధునిక యంత్రాలు

- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 3 :** వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని దేశం లోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80% రాయితీతో రైతులకు డ్రోన్లు అంది స్తోందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్‌లో గండేపల్లి మండలం సూరం పాలెం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర సిహెచ్ సి రైతు గ్రూపుకు డ్రోన్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీలో వ్యవసాయ పెట్టుబడులను తగ్గించడానికి సకాలంలో పురుగు మందులు మరియు సూక్ష్మ ఎరువులను పంటలకు అందించడానికి వ్యవసాయ డ్రోన్ పరికరాలను వినియోగించేలా సబ్సిడీపై వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందని వాటితో అన్నదాతలు ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేసేలా చర్యలు తీసుకుంటోంది. సాగుకు సాంకేతికతను జోడిస్తే ఖర్చులు ఆదా అవుతాయని, సేద్యం లాభసాటిగా మారుతుందన్నారు. ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాల వారీగా పరిమితంగా రైతు గ్రూపులకు డ్రోన్లు అందిస్తుందన్నారు. అన్నదాతలను ప్రోత్సహించ డానికి రాష్ట్రానికి 875 యూనిట్లు మంజూరు చేసింది. ఐదుగురు రైతుల గ్రూపును లబ్ధిదారులుగా గుర్తించింది. జిల్లాల వారీగా ఎంపిక పూర్తి చేసి వ్యవసాయ శాఖతో వారికి శిక్షణ ఇప్పించింది. ఈ డ్రోన్లు అందిస్తున్నామని రూ.8 లక్షల రాయితీతో ఒక్కో యూనిట్ ధర రూ.9.80 లక్షలు, ఇందులో రైతుల వాటా రూ.1.96 లక్షలు, మిగిలిన రూ.8 లక్షలు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రైతుల వాటాను బ్యాంకుల ద్వారా రుణమిప్పించి డ్రోన్ కంపెనీలకు చెల్లించేలా చర్యలు తీసుకుం దని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కుంచే రాజా, అడబాల భాస్కర రావు, ఉంగరాల రాము, ఏడిఏ జి శ్రీనివాస్, బొల్లంరెడ్డి రామకృష్ణ, గండేపల్లి మండల వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్, తవటం వీరభద్రరావు, ఐఓబి బ్యాంక్ మేనేజర్, సూరంపాలెం విహెచ్ఎ సాయికిరణ్, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

### బాలల బంగారు భవిష్యత్తు కోసం

## ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలి



ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 3 : బాలల బంగారు భవిష్యత్తు కోసం సమాజంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ పిలుపు నిచ్చారు. స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో మిషన్ వాత్సల్య అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ చట్టాలపై నిర్వహించిన మిషన్ వాత్సల్యకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దీనిలో భాగంగా శిశు సంక్షేమ శాఖ చే ఏర్పాటు చేసిన ఉయ్యాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే విషయమును ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని, బాలల బంగారు భవిష్యత్తు కోసం సమాజంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వారి కర్తవ్యాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎన్ని చట్టాలున్నా, ఎన్ని న్యాయస్థానాలు ఉన్నా మనిషిలో పరివర్తన ద్వారానే సమాజంలో మార్పు తీసుకు రాగలమని అన్నారు.బాలల వికాసం కోసం, అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని , వాటిని సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా వారి వికాసానికి తోడ్పాటు అందించవలసిన ఆవశ్యకత అధికారుల పైన , సమాజంలో ప్రతి తరువాయి 4లో..



### 850 ఎకరాల వరి భూములకు

## నీటి సంక్షోభ భయం..!

### నారాయణపురంలో వంతెన మూసివేతతో గ్రామస్తులు, రైతుల్లో ఆందోళన



**ఉంగుటూరు, పెన్ పవర్ జూలై 3 :** నారాయణపురం వంతెన మూసివేతతో సాగు భూములకు నీటి లభ్యత ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి నెలకొంది. ఏలూరు ప్రధాన కాలువపై ఉన్న నారాయణపురం వంతెనను జూన్ 15న శిథిలావస్థకు చేరడంతో అధికారులు మూసివేశారు. దీంతో ఇప్పుడు ఏలూరు నుంచి వచ్చే భారీ వాహనాలన్నీ కాలువ గట్టు రోడ్డు నుంచి చేబ్రోలు పోలీస్ స్టేషన్ మీదుగా జాతీయ రహదారిని చేరాల్సి వస్తోంది. అయితే, ఈ మార్గంలో ఉండే అండర్ టన్నెల్ (యూటీ) ద్వారా ఏడాదికి రెండు పంటలు సాగునీరు అందుకుంటున్నాయి. ఏలూరు కాలువ దిగువగా నారాయణపురం పరిధిలో సుమారు 850 ఎకరాల తరువాయి 6లో..

## సుపరి పరిపాలన ద్వారా ఇంటింటికి సంక్షేమం

### ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు



**అమలాపురం పెన్ పవర్ జూలై 3 :** సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు , సుపరిపాలన ద్వారా ఇంటింటికీ రెట్టింపు సంక్షేమం అందిస్తోందని అమలాపురం పట్టణం 2, 3, 6 వ వార్డులలో కూటమి ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మెట్ల రమణబాబు తిక్కిరెడ్డి నేతాజీ చిక్కాల గణేష్‌శెట్టి అదిబాబు. దున్నాల దుర్గా,గెల్లా మీనాకుమారి, మాకిరెడ్డి పూర్ణిమ, వలవల శివరావు, బోనం సత్తిబాబు,గిడ్ల వెంకటేష్,కుంచె రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మెకానిక్ డే



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 3 :** అంబాజీపేట లో మెకానిక్ డేను ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ గణపతి మెకానిక్ యూనియన్ అధ్యక్ష లు గెద్దాడ సత్తిబాబు, కార్యదర్శి గాడి నాగబాబుల ఆధ్వర్యంలో మెకానిక్ డే ను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన కూడలిలో మెకానిక్ అందరూ మెకానిక్ డే సంద ర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచి ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సత్తిబాబు మాట్లాడుతూ తోటి మెకానిక్ సోదరులతో మెకానిక్ డే జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అందరూ వాహనాలను బాగుచేయడంలో మంచి నైపుణ్యం సాధించాలని వాహన యజమానుల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కముజు చిరంజీవి, కుంపట్ల నాగబాబు, కాండ్రేగుల వెంకటేశ్వరరావు, మట్టపర్తి ప్రసాద్, పలివెల తాతారావు, గెద్దాడ శ్రీ నివాసరావు, షణ్ముఖ వెంకట సత్యకుమార్, బొక్కా మూర్తి, మారిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు తాత్కాలిక అంతరాయం

**కాజులూరు, జూలై 3, పెన్ పవర్:** వృక్షాల ట్రిమ్మింగ్ పనుల కారణంగా 04-07-2025 శుక్రవారం ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండనున్నది.ఈ అంతరాయం 33/11 కేవీ కాజులూరు సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఫీడర్ల క్రింద ఉన్న గ్రామాలకు వర్తిస్తుంది:1. కాజులూరు2. ఐతపూడి3. తిప్పరాజుపాలెం 4. ఒంటితాడి 5. పల్లిపాలెం 6. శీలఅలాగే 33/11 కేవీ ఆర్యవటం సబ్‌స్టేషన్ పరిధి లోని 11 కేవీ గొల్లపూడి ఫీడర్ క్రింద ఉన్న గ్రామాలు: 1. గొల్లపూడి 2. కొంగోడు3. బంధనపూడి 4. చీకట్ల వారిపేట 5. మతుకుమిల్లి 6. తర్లంపూడి 7. టి.మామిడాద 8. చేదువాడ ఇందులో ఇండస్ట్రీలు, ఆక్వా ఏరియాలు కూడా ఉన్నాయి. వినియోగదారులు తగిన జాగ్రత్తలు తీసుకుని సహకరించవలసిందిగా ఎస్. ఉదయ భాస్కర్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎలక్ట్రికల్ ఆపరేషన్, కాకినాడ తెలియజేసారు.

## మస్కట్లో చిక్కుకున్న రామలక్ష్మి

### స్వదేశానికి తీసుకొచ్చేలా స్పందించిన మైగ్రేషన్ అధికారులు



**అమలాపురం పెన్ పవర్ జులై 3 :** మస్కట్ లో చిక్కుకున్న అయినవిల్లి మండలం విలస గ్రామానికి చెందిన సవరపు రామలక్ష్మి స్వదేశానికి తీసుకురావాలన్న విన్నపంపై కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులు స్పందించారు.అయినవిల్లి మండలం విలస గ్రామానికిచెందిన సవరపు రామలక్ష్మి మస్కట్లో చిక్కు కుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు తనను రక్షించి స్వదేశానికి తీసుకు రావాలంటూ విలపిస్తూ ఓ వీడియో వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేసింది. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఓ ఏజెంట్ ఈ ఏడాది మార్చి నెలలో ఉపాధి నిమిత్తం రామలక్ష్మిని మస్కట్ పంపాడు. అక్కడ ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఇంటి యజమానులు తిండి సక్రమంగా పెట్టకుండా చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు వాపోయింది. మస్కట్లో రామలక్ష్మి అక్కడి భారత రాయబార కార్యాలయం వద్దకు వెళ్లిన,ఎవరూస్పందించలేదని, అధికారులు ప్రజాప్ర తినిధులు తనను రక్షించి స్వదేశానికి తీసురావాలని వేడుకుంది. దీనిపై పోలీసుల కు ఫిర్యాదు చేసినట్లు ఆమె కుమారుడు సతీష్ తెలిపాడు. ఈ అంశంపై కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులు తక్షణమే స్పందించి భారత రాయబారం కార్యాలయం నుండి రెండు రోజులలో ఇండి యాకు తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేసినట్లు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి ,డిఆర్ఓ బివిఎన్ రాజకుమారి వెల్లడించారు.

## రాజోలు రోటరీ క్లబ్ అధ్యక్షుడుగా కాసు శ్రీనివాస్



**అమలాపురం/రాజోలు పెన్ పవర్, జూలై 3 :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు మండలం లో రాజోలు రోటరీ క్లబ్ అధ్యక్షులు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు కాసు శ్రీనివాస్ కు రాజోలు ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేసి, శ్రీను కి జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ, శాలువా పూలదండలతో చిరు సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు దొమ్మేటి శ్రీనివాస్, మణికంఠ, ప్రసాద్, ప్రభ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో చింతచెట్టు కూలి ఇళ్లు ధ్వంసం

### బాధితులకి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి..





**దేవీపట్నం,పెన్ పవర్,జూలై3 :** గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురు స్తున్న భారీ వర్షాలు అల్లూరి సీతారామరాజు జిల్లాలో తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. రంపచోడవరం మండలం సీతపల్లి గ్రామంలో టాకర పద్మ, టాకర దుర్గాదేవి అనే మహిళలు నివసిస్తున్న ఇళ్లపై పెద్ద చింతచెట్టు అకస్మాత్తుగా పడిపోవడంతో రెండు ఇళ్లు పూర్తిగా కుప్ప కూలిపోయాయి. ఇంటిపైనే కాకుండా,శివారులో ఉన్న చిన్న షాపుపై కూడా చెట్టు విరిగిపడింది. ఈ ఘటనలో ఇళ్లతో పాటు ఇంటి సామాగ్రి కూడా పూర్తిగా ధ్వంసమైంది. చింతచెట్టు వృక్షం పురాతనంగా ఉండటం,భారీ వర్షాలకు నేల తడిగా మారిపోవడం వల్ల రాత్రి సమయంలో ఒక్కసారిగా కూలిపోయిందని స్థానికులు తెలిపారు. ఇళ్లను కోల్పోయిన బాధితులు తాము దారుణమైన ఆస్తినష్టం పాలయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు తక్షణం స్పందించి,తమకు నష్టపరిహారం చెల్లించి,నివాసం కోసం తగిన సహాయం చేయాలని కోరుతున్నారు. విషయాన్ని గుర్తించి సంబంధిత అధికారులు పరిశీలించి బాధిత కుటుంబాలకు వెంటనే ఆర్థిక, నివాస సహాయం అందించాలని గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రస్తుతం బాధిత కుటుంబాలు పక్కింటి వద్ద తాత్కాలికంగా ఆశ్రయం పొందుతున్నాయి. అధికారుల పర్యటన కోసం వారు ఎదురుచూస్తున్నారు.

# సుపరి పాలన తొలి అడుగులో పాల్గొన్న మాజీ మంత్రి చిక్కాల





**అమలాపురం /అయినవిల్లి పెన్ పవర్, జూలై 3 :** బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం అయినవిల్లి గ్రామంలో పంచాయతీ వద్ద 178వ బూతులో ఇంటింటికి తిరిగి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజల మధ్యలోకి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మై టిడిపి యాప్ ద్వారా నమోదు చేసిన పి.గన్నవరం నియోజకవర్గం పరిశీలికులు మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావు, పి.గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నామన రాంబాబు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యశ్వర రావు అంబాజీపేట ఏఎంసీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యపరాజు సత్యనారాయణ రాజు, వస్కా శ్యామ్, నేదునూరి వీరరాజు, కుడిపూడి బుజ్జి సరెళ్ల సత్యనారాయణ మట్టపర్తి రాజేశ్వరరావు పోతుల వెంకటరావు, కాకర శ్రీనివాస్, పెనుమచ్చ సూరిబాబు రాజు వెలిగట్ల సాయిబాబు గిత్తిక చిన్న వంద్రపాటి విగ్నేశ్వరుడు కర్రి రాము బడుగు జోగేష్ గుమ్మడి వెంకటేశ్వరరావు బడుగు వెంకటేష్ కుసుమ బహుగుణ మదుర రమేష్ చిల్లె గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భద్రతపై చైతన్య వేదిక జడ్డంగి ఎస్సై చిన్నబాబు




**రాజవొమ్మంగి, పెన్ పవర్ జూలై 3 :** రాజవొమ్మంగి మండలం జడ్డంగిలోని ప్రభుత్వ ఆదివాసీ బాలికల వసతి పాఠశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై చిన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు, మంచి స్పర్శ –చెడు స్పర్శ మధ్య తేడా ఏమిటో సున్నితంగా, స్పష్టంగా వివరించారు. ఏదైనా అసౌకర్యకర పరిస్థితే ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, లేదా నమ్మకమైన వ్యక్తులకు చెప్పాల్సిన అవసరాన్ని ఎస్సై చిన్నబాబు గారు హత్తుకునేలా వివరించారు. “తేడా గుర్తించి సహాయం కోరటం అనేది బలమైన నిర్ణయం. చిన్నప్పటి నుంచే జాగ్రత్తతో ఎదగాలి” అని తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళల రక్షణకు సంబంధించి నేర చట్టాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. చదువు ద్వారా శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పొందవచ్చని ఉద్బోధించారు. విద్యార్థులు ఆసక్తిగా వినడం, ప్రశ్నలు అడగడం ద్వారా కార్యక్రమం చైతన్యవంతంగా సాగింది. అలాగే, ఎస్సై చిన్నబాబు గారు విద్యార్థులను ఉద్దేశించి “మీ తల్లిదండ్రులు ఎంత కష్టపడుతూ చదువుకు తోడ్పడుతున్నారో అర్థం చేసుకోండి. వారి కష్టానికి మీరు చదివి మంచి మార్గంలో నడవడం అనేది నిజమైన గౌరవం. చదువు మీ భవిష్యత్తు భద్రతకు బలమైన మెట్టు” అని స్పష్టం చేశారు. ఈ చైతన్య వేదికను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది హృదయపూర్వకంగా సమర్థించగా, విద్యార్థుల్లో స్పష్టమైన అవగాహన కలిగేలా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# శ్రీ వెంకటేశ్వర స్వామి అష్టోత్తర పూజలో పాల్గొన్న భక్తులు

### వెంకటేశ్వర స్వామి సహిత ఐశ్వర్య లక్ష్మి హోమం భక్తులు భక్తిశ్రద్ధాతో





**ఆత్రేయపురం పెన్ పవర్ జులై 3 :** తిరుమల వాడపల్లి క్షేత్రంలో శ్రీ చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న స్వయంభు క్షేత్రంలో గురువారం వేకువ జామున మేలుకొలుపు సేవ అలంకరణ ఉత్సవం సుప్రభాత సేవ శ్రీ వేంకటేశ్వర సహిత ఐశ్వర్య లక్ష్మి హోమం–భక్తులు భక్తిశ్రద్ధా తో పాల్గొన్నారు. శ్రీవారి వసంత మండపంలో అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీవారి అష్టోత్తర నామార్చన పూజ ఘనంగా జరిగింది, అనేక మంది భక్తులు పాల్గొన్నారు. ఆలయంలో జరుగుతున్న శ్రీ వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి విరాళం సమర్పించిన భక్తులు రాజమండ్రి, ఆర్యపురం నికి చెందిన దాసరి గోపి సీత భార్గవి దంపతులు వారి కుటుంబ సభ్యులు 50,116 రూ, సమర్పించారు.అమలాపురం పట్టణానికి చెందిన శ్రీ యర్రమిల్లి రవికుమార్ వెంకట నాగ మీనాక్షి దంపతులు వారి కుటుంబ సభ్యులు 50,116 రూ, విరాళంగా అందించారు, వీరిని ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం తో ఆశీర్వదించగా ఆలయ ఉప కమిషనర్ , కార్య నిర్వహణ అధికారి నల్లం సూర్య చక్రధర్ రావు ,భక్తులను సత్కరించి, శ్రీవారి చిత్రపటాన్ని అందించారు.

# తొండవరం లో సుపరిపాలన ప్రచార కార్యక్రమంలో ఎంపీ హరీష్ బాలయోగి

### ప్రజా సమస్యలు తెలుసుకోవడమే సుపరిపాలన ఉద్దేశం : పాల్గొన్న పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం

**అమలాపురం/ పి.గన్నవరం జూలై 3 :** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం తొండవరం గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు ప్రచార కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి



హరీష్ బాలయోగి పాల్గొన్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, కలసి ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ ప్రజలతో మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో గాని,అభివృద్ధిలో కానీ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ప్రజలు ఏమైనా సలహాలు ఇస్తే తెలుసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలియజేసే కార్యక్రమ ఉద్దేశం అన్నారు. జగన్ అమ్మఒడి ఇంట్లో ఒకరికి మాత్రమే ఇచ్చారని కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలు తల్లికి వందనం చెల్లించామన్నారు. హామీల అమలులో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం వేసే డబ్బులతో పాటు రైతులకు అన్నదాత సుఖీభవ అమలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆగస్టు నెల నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. సంక్షేమాన్ని అభివృద్ధిని ప్రజలకు సమపాలల్లో ప్రజలకు అందిస్తామని ఎంపీ హరీష్ తెలిపారు.

### తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా

# సాగు, త్రాగు నీటి విడుదల

(3వ పేజీ తరువాయి) సారె సమర్పించారు. అనంతరం మంత్రి తాడిపూడి ఎత్తిపోతల పథకంలోని పంపు నంబర్–1 ను ప్రారంబించి నీటిని విడుదల చేశారు. రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటు కలిగించే ఈ ప్రాజెక్టు, త్రాగునీటి సమస్యలను పరిష్కరించే దిశగా కూడా కీలకపాత్ర పోషిస్తుందని మంత్రి నిమ్మల రామా నాయుడు పేర్కొన్నారు. ప్రాజెక్టు ద్వారా తూర్పు గోదావరి, ఏలూరు జిల్లాలలోని 14 మండలాల్లోని 139 గ్రామాలకు తాగునీటి సరఫరా మెరుగవుతుందని, తద్వారా దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్యాకేజీ 4 కింద సబ్ లిఫ్ట్ 1 నుంచి 4 పంపులలో 1 నుంచి 3 పంపుల ద్వారా సాగునీటి సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు. సబ్ లిఫ్ట్ 5 ద్వారా దేవరపల్లి మండలం పరిధిలో నిర్మించి, పాక్షికంగా పనులు పూర్తి చేసి ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నట్లు మంత్రి రామా నాయుడు తెలియ చేశారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం సామర్థ్యంలో 2,06,600 ఎకరాలకు గాను తూర్పు గోదావరి జిల్లాలో 1,01,785 లకి గాను 97,433 ఎకరాలకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం అందుబాటులోనికి తీసుకుని వొచ్చిన తర్వాత 2006 నుంచి 2024 వరకు 51.402 టిఎంసి నీటి వినియోగం చెయ్యడం జరిగిందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు, చిర్రి బాలరాజు, చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తి, సూపరింటెంట్ ఇంజనీర్ సుగుణాకర్ రావు, ఏపీ సాగునీటి సంఘాల ప్రాజెక్టుల అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, కొవ్వూరు ఆర్డీవో రాణి సుష్మిత, జల వనరుల శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేరు రిజర్వాయర్‌కు గ్రహణం పట్టింది



(3వ పేజీ తరువాయి) ఒకే ఒక్కడు చిమ్మ చీకట్లో బిక్కు బిక్కు మంటూ రాత్రుళ్ళు డ్యూటీ చేయవలసి వస్తుంది. మెట్ట ప్రాంత రైతాంగానకి వరదాయినిగా ఉన్న ఏలేరు రిజర్వాయర్ కు విధులు నిర్వహించడానికి ఉద్యోగస్తులు లేరు. అసలే వర్షాకాలం వరదలు వస్తే డ్యూటీ చేయడానికి సిబ్బంది లేరు. ఏలేరు రిజర్వాయర్ నిర్వహణకు ఉద్యోగస్తులు, సిబ్బంది వందల సంఖ్యలో ఉండేవారు. కాలక్రమేనా రిటైర్ అయిన వాళ్ళు స్థానంలో కొత్త ఉద్యోగులను ప్రభుత్వం నియమించలేదు. దీంతో ఉద్యోగుల సంఖ్య 33 కి చేరుకుంది. ఏలేరు రిజర్వాయర్ నిర్వహణకు సుమారు 150 మంది కావలసి ఉంది. గత కొంతకాలంగా సిబ్బందిలేమితో కొట్టుమిట్టాడుతున్న రిజర్వాయర్ అధికారులు రిజర్వాయర్ నిర్వహణకు సిబ్బంది కావాలని ఎన్నిసార్లు ప్రభుత్వ అనుమతుల కోసం విన్నవించుకున్న ఎవరూ పట్టించుకోవడంలేదు. ఏలేరు రిజర్వాయర్ కు సంబంధించి 2,3 సబ్ డివిజన్లలో 22 మంది ఆఫీస్ సబార్నెట్స్ (అటెండర్లు) కావాలి, కానీ ఇద్దరే ఉన్నారు. డి ఈ ఒకరు ఇటీవలే డిప్టేషన్ పై ధవలేశ్వరం నుండి ఏలేశ్వరం వచ్చారు. ఏఈలు ముగ్గురు ఉండాలి, కానీ ఎవరూ లేరు. జేఈలు 7గురు కావాలి, కానీ ముగ్గరే ఉన్నారు. టైపిస్టులు డివిజన్ కు ఇద్దరు ఉండాలి. కానీ ఎవరూ లేరు. వర్క్ ఇన్స్పెక్టర్లు 4గురు ఉండాలి, కానీ ఎవరూ లేరు. హెడ్ మజ్దూర్ లు 6గురుకు ఒక్కరే ఉన్నారు. మ్యాన్ మజ్దూర్లు 17 కి ఇద్దరే



ఉన్నారు. ఉమెన్ మజ్దూర్ 7గురికి ఇద్దరే ఉన్నారు. ప్రాజెక్టుకు ముఖ్యమైన ఫిట్టర్ పోస్ట్ ఖాళీగానే ఉంది. ఆపరేటర్లు ఇద్దరు కావాలి, ఒక్కరే ఉన్నారు. హెల్పర్లు ముగ్గరికి ,ఇద్దరే ఉన్నారు. దీంతో సిబ్బంది లేని వ్యవస్థలో పనిచేయడం కష్టమనిపించి చాలామంది అధికారులు వచ్చినట్టే వచ్చి కొంత కాలంలో వేరే ప్రాంతానికి బదిలీ చేయించుకుంటున్నారు. ప్రస్తుతానికి అధికారులు కూడా లేరు. ఉన్న ఒకరు ఇద్దరు అధికారులు డిప్యూటేషన్ పై పని చేస్తున్నారు. అంటే పూర్తి స్థాయి లో డ్యూటీ చేసే అధికారులు కూడా కరువయ్యారన్నమాట. ఎట్టకేలకు ఇటీవల అత్యవసరంగా ఏలేరు ప్రాజెక్టు నిర్వహణకు అన్ని కేడర్ల సిబ్బంది కలిపి 103 మంది ప్రభుత్వం శాంక్షన్ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు సిబ్బందిని నియామకం పట్ల ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదు. అసలే వర్షాకాలం. రిజర్వాయర్ వరదలు వస్తే డ్యూటీ చేసే వారు లేరు. పూర్తిస్థాయి నియామకాలు చేపట్టే వరకు, తాత్కాలిక ప్రాతిపదికన గతంలో ప్రాజెక్టులో పని చేసిన అనుభవమున్న రిటైర్ సిబ్బందిని అవుట్సోర్సింగ్ పద్ధతిన నియమిస్తే బాగుంటుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. సిబ్బందిలేమితో ప్రాజెక్టు గట్లు అన్ని చెట్లతో నిండిపోయాయి. ప్రాజెక్టు రహదారులు మూసుకుపోయాయి. గేట్లు తుప్పు పట్టి ఉన్నాయి. వరద వస్తే అత్యవసర పరిస్థితుల్లో గేట్లు తెరుచుకుంటాయో లేదో తెలియని పరిస్థితి. ట్రాన్స్ఫార్మర్ పాడైపోయి ప్రాజెక్టు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలచిపోయి రెండు నెలలు కావస్తున్నా, పట్టించుకునే అధికారులు లేరు. సిబ్బంది లేక పర్యవేక్షణ లోపంతో ప్రాజెక్టు ప్రాంతాలు దొంగలకు నిలయాలుగా మారాయి. ప్రాజెక్ట్ ఆస్తులు ఎన్ని దోచుకుపోయిన అడిగే నాథుడే లేడు. దీంతో ఏలేరు ప్రాజెక్టు నిర్వాహణ పూర్తిగా భ్రష్టు పట్టి పోయింది. అధికారులను, సిబ్బందిని యుద్ధ ప్రాతిపదికన పూర్తిస్థాయిలో నియమించి, జంగిల్ క్లియరెన్స్ చేయించాలని, మట్టిగట్లపై పర్యవేక్షణ రహదారులను పునర్ నిర్మించి, విద్యుత్ సరఫరా పునరుద్ధరించి ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు పట్టిన గ్రహణాన్ని విడిపించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### బాలల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలి



(3వ పేజీ తరువాయి) ఒక్కరి పైన ఉందని అన్నారు. బాల్య వివాహాలు, బాలల అమ్మకం, బాలల శ్రమదోపిడి, బాల కార్మిక వ్యవస్థ వంటి అంశాలపై లోతైన అధ్యయనం ద్వారానే వ్యవస్థలో మార్పులు తీసుకు రాగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఎంపీపీ గొల్లపల్లి నరసింహం మూర్తి, మేడిశెట్టి బాబి, అలమండ చలమయ్య, మూది నారాయణస్వామి, బొది కూడారెడ్డిగోపి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవటంలో ప్రసాద్ మాస్టారు మృతి

### - గ్రామంలో తీవ్ర విషాదం



**కాజులూరు, జూలై 3 పెన్ పవర్ :** కాజులూరు మండలంలోని ఆర్యవటం గ్రామంలో ప్రసాద్ మాస్టారు మృతి తో గ్రామంలో తీవ్ర విషాదచాయలు అలుముకు న్నాయి. స్థానికంగా ప్రఖ్యాతి గాంచిన పితాని వీరభద్రం మాస్టారు కుమారుడు ప్రసాద్ (50), గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్ లో చికిత్స పొందుతూ బుధవారం కన్నుమూశారు.ప్రసాద్ మాస్టారు ప్రస్తుతం గొల్లపాలెం జెడ్పీ హైస్కూల్ లో క్రాఫ్ట్ టీచర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఉద్యోగంలో చేరక ముందు ఆయన గ్రామంలోని అనేక మంది విద్యార్థులకు ప్రైవేటుగా పాఠాలు చెప్పి, వారికి విద్యార్థిక జీవితం లో మార్గదర్శకునిగా నిలిచారు. ఆయన శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు ప్రస్తుతానికి ఉన్నత స్థానాలను అధిరోహించి, సామాజిక జీవితంలో రోల్ మోడల్స్ గా ఎదిగారు. గత ఆరు నెలలుగా కాలేయ సమస్యతో బాధపడుతూ వైద్యుల సూచనలతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో గుండె శస్త్రచికిత్స చేయించుకు న్నారు. అయితే, శస్త్రచికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి విషమించి బుధవారం తుదిశ్వాస విడిచారు.ప్రసాద్ మాస్టారు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బుధవారం సాయంత్రం స్వస్థలమైన ఆర్యవటం లో అంత్య క్రియలు నిర్వహించారు.ప్రసాద్ మాస్టారు తండ్రి వీరభద్రరావు మాస్టారు స్థానికంగా డ్రాయింగ్ టీచర్ గా పనిచేసి, అలాగే బుర్రకథ కళాకారుడిగా ఆ ప్రాంతంలో మంచి పేరుపొందారు.ప్రసాద్ మాస్టారు మృతిపై స్థానిక ప్రజలు, సహోద్యోగులు, విద్యార్థులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## వానపల్లి పాలెంలో ఇంటింటికి సుపరిపాలన



**అమలాపురం పెన్ పవర్ జూలై 3 :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు గ్రామలలో నిర్వహించే సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో భాగంగా ఉప్పలగుప్తం మండలం, వానపల్లిపాలెం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి ప్రజల నుండి సమస్యలను శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటల రామం, రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ లంకె భీమరాజు, మాజీ జడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగేలా నానాజీ, వానపల్లిపాలెం టిడిపి గ్రామకమిటి అధ్యక్షులు బాపందు, పెయ్యల దుర్గారావు, రవణం మధు, చీకట్ల ఏసుబాబు,పెమ్మిరెడ్డి సత్యనారాయణ, మల్లాడి వెంకటరమణ మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో హరిహర వీరమల్లు ట్రైలర్ ప్రదర్శన

### సందడి చేసిన పవన్ కళ్యాణ్ అభిమానులు






**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 03:** డిప్యూటీ సీఎం, జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్ర ట్రైలర్ లాంచ్ కార్యక్రమం గురువారం జగ్గంపేట నాగేశ్వర థియేటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై ప్రొజెక్టర్ స్విచ్ ఆన్ చేసి ట్రైలర్ లాంచ్ చేశారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ కటౌట్ కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ హరిహర వీరమల్లు ట్రైలర్ చాలా బాగుందని, చరిత్ర గురించి చెప్పే ఇలాంటి సినిమా ఈ రోజుల్లో చాలా అవసరం అని, హరిహర వీరమల్లు చిత్రం విడుదలై భారీ విజయం చేకూరాలని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ ఫిల్మ్స్ అధినేత కొత్త శివ, ఏఎంసి వైస్ చైర్మన్ బుదిరెడ్డి శ్రీనివాస్, జనసైనికులు కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం ఎదురుగా బురదమయం



**వై.రామవరం,పెన్ పవర్, జూలై 3 :** చవిటి దిబ్బల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా బురదమయంగా ఉండడంతో పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని వాపోతున్నారు. మండలం లోయర్ పార్ట్ లో ఉన్న చవిటిదిబ్బల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా గేటు వద్ద గత కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా బురదమయంగా మారిందని అంటున్నారు. వర్షపు నీరు నిలువ ఉండడంతో నాలుగు చక్రాల వాహనాలు దీని పైనుండి వెళ్లి వస్తూ ఉండడంతో గేటు దగ్గర బురద మయంగా మారిందని అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా నీరు నిలువ ఉండకుండా, రహదారి బురదమయంగా మారకుండా చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## పోలీసులంటే భయం పోవడానికే సివిక్ యాక్షన్ కార్యక్రమం

### సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ పార్థసారథి




**చింతూరు, పెన్ పవర్, జూలై 3 :** పోలీసులపై ప్రజల భయం తొలగించి, వారితో కలిసి మెలిసి ఉండేందుకు సివిక్ యాక్షన్ కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని సీఆర్‌పీఎఫ్ 219 బెటాలియన్ కమాండెంట్ పార్థసారథి ఘోష్ అన్నారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లాలోని బేజి గ్రామంలో సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ పార్థసారథి, అసిస్టెంట్ కమాండెంట్ యాష్ గౌతమ్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులకు వ్యవసాయ పరికరాలు, రేడియోలు, వృద్ధులకు, మహిళలకు రగ్గులు, దుప్పట్లు, విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. గ్రామస్థులతో కలిసి సీఆర్‌పీఎఫ్ అధికారులు సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బేజి గ్రామ ప్రజలు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది భారీగా పాల్గొన్నారు. ప్రజలతో పోలీసుల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించేందుకు ఈ కార్యక్రమాలు వంతుగా కొనసాగుతాయని కమాండెంట్ పార్థసారథి తెలిపారు.



## రంపచోడవరంలో 1/70 చట్టానికి విరుద్ధంగా అక్రమ కట్టడాలు

### - సిపిఎం ప్రాంతీయ కమిటీ వినతిపత్రం - అధికారులపై నిరసన





**దేవీపట్నం,పెన్ పవర్,జూలై3 :** రంపచోడవరం కేంద్రంలో 1/70 చట్టానికి,పీసా చట్టానికి విరుద్ధంగా అర్కా రిసార్ట్స్ జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తక్షణమే ఆపాలని సీపీఎం రంపచోడవరం ప్రాంతీయ కమిటీ డిమాండ్ చేసింది.గిరిజనేతరులు బినామీల పేర్లతో రిసార్ట్స్,లాడ్జీలు,బార్,రెస్టారెంట్లు నిర్వహిస్తున్నట్లు ఆరోపిస్తూ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలంకి,సబ్ కలెక్టర్ కల్పశ్రీ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ,ఏజెన్సీ ప్రాంతం రాజ్యాంగం కల్పించిన 5వ షెడ్యూల్ కింద ప్రత్యేకంగా రక్షించబడిన ప్రాంతమని,ఇక్కడ గిరిజనేతరుల ప్రవేశం మరియు వ్యాపారాలు నిషిద్ధమని గుర్తుచేశారు.1996 పీసా చట్టం,1998 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గిరిజన హక్కులకు భంగం కలిగించే చర్యలు చట్టవిరుద్ధమని తెలిపారు.అర్కా రిసార్ట్స్ లో బినామీల పేర్లతో నడుస్తున్న రిసార్ట్స్, లాడ్జీలు,బార్లు తదితరాలపై వెంటనే విచారణ జరిపి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని,గిరిజన చట్టాలకు అనుగుణంగా వాటిని గిరిజన సంఘాలకు అప్పగించాలని సిపిఎం డిమాండ్ చేసింది.ఇలా చేయడం ద్వారా గిరిజనులకు ఉపాధి కల్పించవచ్చని పేర్కొన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ యం.వాణిశ్రీ,జిల్లా కమిటీ సభ్యులు కే.శాంతి రాజు తదితరులు ఉన్నారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల గిరిజన హక్కులకు భంగం కలుగుతోందని విమర్శిస్తూ,తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం




**అంబాజీపేట/పి.గన్నవరం, పెన్ పవర్, జూలై 3 :** ఇండియన్ క్రిస్టియన్ డే సందర్భంగా డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ పి.గన్నవరం రీజనల్ ఆధ్వర్యంలో పి.గన్నవరం లో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాసర్ట్స్ ఫెలోషిప్ జనరల్ సెక్రటరీ డా. ధనరాజ్ చికిలే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని పేదలకు ఉచితంగా వైద్య సదుపాయాలు అందించాలనే ఉద్దేశంతో మెడ్ యునైటెడ్ హాస్పిటల్ సహకారంతో పి.గన్నవరం, అంబాటివారిఅలెం గ్లోరి పెంతెకోస్తు ప్రార్థనా మందిరములో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసామని అన్నారు. జనరల్ వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు, ఈసిజి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడవైజర్ పోప్ జాన్ పాల్ చోడే, జిల్లా జాయింట్ సెక్రటరీ రెవ. యన్. రవి కుమార్, రిజియన్ చైర్మన్ రెవ యన్. రాజు, వైస్ చైర్మన్ రెవ. వై. విజయ్, అంబాజీపేట మండల ప్రెసిడెంట్ రెవ. సిహెచ్. కరుణాకర్, సభ్యులు రెవ. నెల్లి శాంతి రాజ్, రిజియన్ కార్యవర్గ సభ్యులు రెవ. యస్. జ్యోతి బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసి గిరిజన సంఘం మహాసభను జయప్రదం చేయండి : కారం నాగేష్ పిలుపు



**చింతూరు, పెన్ పవర్, జూలై 3 :** ఆదివాసీల సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తున్న ఆదివాసి గిరిజన సంఘం 8వ మండల మహాసభను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి కారం నాగేష్ పిలుపునిచ్చారు. జూలై 6న చింతూరు మండలం లక్కవరం గ్రామంలో ఈ మహాసభ జరగనుంది. లక్కవరం గ్రామంలోని తులసి పాక పంచాయతీలో గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా, కారం నాగేష్ మాట్లాడుతూ ఆదివాసి గిరిజన సంఘం 2003లో భద్రాచలం కేంద్రంగా ఏర్పాటు అయిందని, అప్పటి నుండి 1/70 చట్ట అమలు, 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీలకు 100 శాతం ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై ఉద్యమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు, ఉపాధ్యక్షులు బొప్పన కిరణ్, జిల్లా కార్యదర్శి పులి సంతోష్ తదితర ప్రముఖులు హాజరుకానున్నారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో ఏజెన్సీ ప్రాంతాల్లో సహజ వనరులు, ఖనిజ సంపదలను కార్పొరేట్లకు అప్పగించేందుకు ప్రభుత్వ విధానాలు సాగుతున్నాయనీ, వాటిపై విస్తృతంగా పోరాడేందుకు చైతన్యభరిత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఇక మహాసభలో భవిష్యత్తు ఉద్యమాలకు దిశానిర్దేశం చేయడంతో పాటు నూతన నాయకత్వాన్ని ఎన్నుకునే ప్రక్రియ కూడా జరగనుంది. మండలంలోని అన్ని ప్రతినిధులు తప్పక హాజరై ఈ మహాసభను విజయవంతం చేయాలని కారం నాగేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు మడకం చిన్నయ్య, కారం సుబ్బారావు, ధర్మల వీరభద్రం, పూసం వీరయ్య, కలుముల మల్లేష్, మడకం రామారావు, మడకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను బడిలో చేర్పించాలి : జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూలై 3 :** బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ ఆదేశించారు. మండలంలోని ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయు లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈఓ నారాయణ మాట్లాడు తూ ప్రతి పాఠశాల పరిధిలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. బడి వయసు కలిగిన విద్యార్థినీ విద్యార్థు లు అందరూ బడిలోనే ఉండాలని సూచించారు. పాఠశాల సమయానికి ఉపా ధ్యాయులు, విద్యార్థులు హాజరు ఇన్ టైంలో నమోదు చేయాలని తెలిపారు. పాఠశాలకు హాజరైన విద్యార్థులందరి, లెర్నింగ్ అవుట్ కమ్స్ ని మెరుగు పర్చాలని కోరారు. అకడ మిక్ క్యాలెండర్ ప్రకారం ప్రతి నెల సిలబస్ను పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థుల నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, వర్క్ బుక్స్ కరెక్షన్స్ ప్రతిరోజు అప్డేట్ చేయాలని తెలిపారు. క్లస్టర్ ప్రధాన ఉపాధ్యా యులు వారి పరిధిలోని అన్ని పాఠశాలలకు అకడమిక్ మోనిట రింగ్ అధికారిగా ఉంటారని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయులు బోధించుచున్న సబ్జెక్టు వారీగా టీచర్ హ్యాండ్ బుక్స్ త్వరలోనే అందించబడతా యని తెలియజేశారు. ఈనెల 10న జరగబోయే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కి తల్లిదండ్రులు అందరూ హాజరయ్యేలా ఉపాధ్యా యులు చర్య తీసుకోవాలని తెలియజేశారు. విద్యార్థుల హెూలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అప్డేట్ చేసి తల్లిదండ్రులకు అందించాలన్నారు. ఎనిమిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులను జూనియర్ రెడ్ క్రాస్ లో రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి ఐదు గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖాధికారులు హనుమ, జ్యోతి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాస్, కనకదుర్గ, సిఆర్పిఎస్ పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యమే సీఎం చంద్రబాబు ధ్యేయం

### - సానా సతీష్ బాబు

#### సీఎం సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన రాజ్యసభ సభ్యులు




**కాకినాడ, జూలై 3 పెన్ పవర్ :** పేదల ఆరోగ్యమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ధ్యేయమని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వ పలు పథకాలు అమలు చేస్తోందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారు పేర్కొన్నారు.కాకినాడ నగరానికి చెందిన చక్కిరాల వీర వెంకట చలపతిరావు కు వైద్య ఖర్చుల కోసం సుమారు లక్ష రూపాయలు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును సానా సతీష్ బాబు గారు బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండి సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, ప్రజల జీవితాల్లో గౌరవం తీసుకురావడం లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, కిడ్నీ, కాలేయం, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న లబ్ధిదారులకు నెలనెలా సకాలంలో పెన్షన్లు అందజేసి ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్టు తెలిపారు. కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, గౌరవప్రదమైన జీవితం కోసం కృషి చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్ర మంలో ఆరిగెల శ్రీనివాసరావు (బున్ని), తోట నవీన్, నులుకుర్తి వెంకటేశ్వరరావు, కార్యాలయం ఇంచార్జ్ మేక లక్ష్మణరావు పాల్గొన్నారు.

## తనపై తప్పుడు కథనాలు రాస్తే చర్యలు తప్పవు

### - పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు హెచ్చరిక



జీలుగుమిల్లి, పెన్ పవర్, జులై 3 బీకొంతమంది నాయకులతో కలిసి తనపై తప్పుడు కథనాలు రాసే వారిపైన చర్యలు తప్పవని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు హెచ్చరించారు. గురువారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఆరు నెలలుగా సోషల్ మీడియాలో ఈ పేపర్ యూట్యూబ్ లో దుష్ప్రచారం చేస్తూ తన ప్రతిష్టను భంగ పరుస్తున్న వారిపై కేసులు పెట్టి జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో సిసి రోడ్లు బిటి రోడ్ల పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే ఓర్వలేక తనపై తప్పుడు ప్రచారం చేయడం తగదని అన్నారు. సోషల్ మీడియా ఈ పేపర్ పిడిఎఫ్ నుండి ట్రూ పాయింటు ద్వారా తనపై నిరాధార ఆరోపణలు చేసిన మూర్తి నాయుడు ని అరెస్టు చేయడం నిదర్శనమని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మీడియా పని చేయాలి గాని ఇటువంటి తప్పుడు రాతలు రాసి బ్లాక్మెయిలింగ్ పాల్పడడం సరికాదని సూచించారు. నా పైన తప్పుడు ఆరోపణలు చేసే వారి పైన కేసులు పెట్టి పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు .జర్నలిజం అంటే నాకు ఎంతో ఇష్టమని సమాజానికి ఉపయోగపడే విధంగా వారు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు, పదం వెంకటకృష్ణ, కురం వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు బుడుపుటి చిరంజీవి, తమ్మన సాంబ తదితరులు పాల్గొన్నారు.

## యర్రవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్‌కు గాయాలు






**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 3 :** యర్రవరం గ్రామం వద్ద జాతీయ రహదారి-16 పై గురువారం సాయంకాలం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ కు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని ఎర్రవరం గ్రామం వద్ద జాతీయ రహదారి-16 పై ముందుగా వెళుతున్న లారీకి అడ్డుగా మేకలమందరావడం రావడంతో లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. లారీ వెనుకనే వస్తున్న కోళ్ల లోడు ఐసర్ వ్యాన్ డ్రైవర్ ఊహించని పరిణామానికి సడన్ బ్రేక్ వేసి ఆగిన లారీని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ గాయపడ్డాడు. ఇంతలో అటుగా వస్తున్న జగ్గంపేట టిడిపి యువ నాయకుడు జ్యోతుల నవీన్ 108కు ఫోన్ చేసి గాయపడ్డ డ్రైవర్ను ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేశారు. దీంతో ట్రాఫిక్ సుమారు గంటపాటు స్తంభించిపోవడంతో, రాకపోకలకు కొంతసేపు అంతరాయం కలిగింది.

## అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి : కమిషనర్ పి రవివర్మ




**అమలాపురం /ముమ్మిడివరం పెన్ పవర్ జూలై 3 :** ముమ్మిడివరం నగర పంచాయతి కార్యాలయ కమిషనర్ వారి చాంబర్ నందు కమిషనర్ పి. రవివర్మ సమక్షం లో అడ్మిన్ సెక్రటరీలు, వి.ఆర్.ఓ.లు, శానిటేషన్ వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ అన్ని శాఖల వారు సమన్వయంతో పని చేయాలని అడ్మిన్ సెక్రటరీలు ఇంటి, ఖాళీ స్థలముల, కుళాయి పన్నులు వసూలకు, వార్డు ప్లానింగ్ సెక్రటరీలు అక్రమ కట్టడములు, ఆక్రమణలు జరగకుండా చూడాలని , శానిటేషన్ సెక్రటరీలు ఉదయం ఫీల్డ్ లో తిరిగి వచ్చే వర్షాకాలాన్ని దృష్టి లో ఉంచుకొని అంటూ వ్యాధులు ప్రభల కుండా చర్యలు చేపట్టాలని బ్లీచింగ్,పినాయిల్ అందుబాటులో ఉంచుకోవాలని ఎక్కడా ఏ విధమైన సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించినారు. ఈ సమావేశంలో సచివాలయ సిబ్బంది మరియు నగర పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## హరిహర వీరమల్లు ట్రైలర్ విజయోత్సవం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 3 :** హరిహర వీరమల్లు సినిమా ట్రైలర్ విజయోత్సవం తాడేపల్లిగూడెంలో గురువారం నిర్వహించారు. శ్రీశ్రీ సినిమా కాంప్లెక్స్ లో పవన్ కళ్యాణ్ నటించిన చిత్రం ట్రైలర్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విజయోత్సవాన్ని నిర్వహించారు. ఈ ట్రైలర్ ప్రదర్శించే థియేటర్ వద్ద బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఐకాన్ బొలిశెట్టి రాజేష్ పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఫోక్సు కేసులో నిందితునికి 15 సంవత్సరాల జైలు శిక్ష వేలు జరిమానా



**అమలాపురం పెన్ పవర్ జూలై 3 :** అయినవిల్లి మండలం సిరిపల్లి గ్రామానికి చెందిన మైనర్ వికలాంగ బాలికను గర్భవతి ని చేసి మొఖం చాటేసిన నిందితునికి కాకినాడ ఫోక్సో కోర్ట్ న్యాయమూర్తి కే. శ్రీదేవి 15 ఏళ్ల జైలు శిక్ష 11000 జరిమానా విధించినట్లు అమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. భీమరాజు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. అయినవిల్లి మండలం తొత్తరమూడి గ్రామానికి చెందిన వనచర్ల సురేష్ బాబు. అమలాపురం ఏఎస్ఎన్ కాలేజీలో ఇంటర్ చదువుతున్న మైనర్ బాలిక కు,మాయ మాటలతో మోసగించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి,అమలాపురం పట్నం గణపతి లాడ్జిలులో నాలుగు సార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని,ఆమె కుటుంబ సభ్యులతో కలిసి అయినవిల్లి పోలీస్ స్టేషన్ తో 8.7.2018 ఫిర్యాదు చేసింది.అప్పటి ఎస్సై షేక్ జానీ భాషా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఏడేళ్లుగా కేసు విచారణ సాగగా ఈరోజు కాకినాడ పోక్సో కోర్టు న్యాయమూర్తి కే.శ్రీదేవి నిందితునికి 15 సంవత్సరాలు జైలు శిక్ష 11వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రభుత్వ తరపు న్యాయవాదులుగా కే.వెంకటరత్నం బాబు, పి.శ్రీనివాస్ వాదనలు వినిపించారు. కోన సీమ జిల్లా ఎస్పీ కృష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులపై మహిళలపై వికలాంగులపై ఇటువంటి అగత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన అప్పటి ఎస్సై షేక్ జానీ భాషని.,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.మురళీకృష్ణను, అప్పటి డిఎస్పి మష్రూమ్ భాషను ఎస్పీ అభినందించారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం... కాగుపాడులో కూటమి నేతల గడప గడపకు పర్యటన



**పెన్ పవర్, ఉంగుటూరు, జులై 3 :** కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఉంగుటూరు మండలం కాగుపాడు గ్రామంలో చురుగ్గా సాగింది. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు అందుతున్న తీరును కూటమి పార్టీ నేతలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కడియాల రవిశంకర్, ప్రస్తుత సర్పంచ్ పొట్ల ఏడుకొండలు, గ్రామ పార్టీ అధ్యక్షుడు అద్దంకి వంశీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసిరాజు, ట్రస్టర్ ఇంచార్జ్ రమేష్, బూత్ ఇంచార్జ్ బన్నీ, కో-కన్వీనర్ కమిట్ నాగరాజు, యూనిట్ ఇంచార్జ్ అనిల్ కుమార్, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.గ్రామస్థులతో ప్రత్యక్షంగా మమేకమై, ప్రభుత్వ పథకాలను ఎలా పొందుతున్నారో తెలుసుకుంటూ, సమస్యలు విని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నేతలు హామీ ఇచ్చారు.

## ఏలేశ్వరంలో ఎంజి ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే సత్య ప్రభ





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 3 :** ఎంజి ఎన్ఆర్ఈ జీఎస్ కార్యాలయాన్ని ప్రత్తిపాడు ఎమ్మెల్యే పరుపులు సత్య ప్రభ గురువారం ప్రారంభించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం కార్యాలయంలో ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ కార్యాలయాన్ని , కంప్యూటర్ సిస్టమ్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి సాంకేతిక సేవలు వినియోగించుకోవడం ద్వారా పనుల్లో పారదర్శకత, గణాంకల్లో స్పష్టత తో ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది వేగవంతంగా నాణ్యమైన సేవలు అందించడానికి ఉపయోగ పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, మేడిశెట్టి బాబి, ఎన్‌డిఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దామనపల్లి ఆశ్రమ పాఠశాలలో మెడికల్ క్యాంప్..

### 231 మంది విద్యార్థులకు జనరల్ హెల్త్ చెకప్ నిర్వహణ..
### హిమోగ్లోబిన్ పరీక్షలు-విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి..
### వర్షాకాలంలో వేడి నీరు, పరిశుభ్రతపై డాక్టర్ అపూర్వ సూచనలు..
### పౌష్టికాహారం అవసరం-ఆరోగ్యంపై ఉపాధ్యాయులకు అవగాహన...



**దేవీపట్నం,పెన్ పవర్,జూలై3 :** దేవీపట్నం మండలంలో ఉన్న దామనపల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహించారు.ఈ క్యాంప్‌ను ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బి.చంద్రకళ ఆధ్వర్యంలో,దేవీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అపూర్వ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మొత్తం 231 మంది విద్యార్థులకు జనరల్ హెల్త్ చెకప్ చేయబడింది.ముఖ్యంగా విద్యార్థుల హిమోగ్లోబిన్ స్థాయిలను పరీక్షించి,అవసరమైన సూచనలు,మందులు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ అపూర్వ మాట్లాడుతూ,విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలి.వర్షాకాలం కారణంగా వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరూ తాగునీటిని వేడి చేసి తాగాలని,పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు.పాఠశాల ఉపాధ్యాయులకు,వాష్ కమిటీ సభ్యులకు,హాస్టల్ సిబ్బందికి పరిశుభ్రత,ఆరోగ్య సంబంధిత అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలను అందించారు.విద్యార్థుల మధ్య ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ,వారికి సరైన జీవనశైలిని అలవరచుకునేలా ప్రోత్సహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో డాక్టర్ అపూర్వతో పాటు ఇతర ఆరోగ్య సిబ్బంది,ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు సైతం పాల్గొన్నారు.ఈ తరహా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని అక్కడి ఉపాధ్యాయ సిబ్బంది అభిప్రాయపడ్డారు.



## మోడీ అభివృద్ధి సంక్షేమ ఫలాలకు ఆకర్షితులై ప్రజలు బీజేపీలోకి





**కూనవరం,పెన్ పవర్,జూలై 3 :** నరేంద్ర మోడీ సారధ్యంలో భారతదేశం అగ్ర రాజ్యాలకు దీటుగా అభివృద్ధిలో ముందుకు సాగుతూ,దేశ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తూ ముందుకు సాగడం దేశ ప్రజల హర్షించడం సంతోషమని మండలంలో భాస్కర థియేటర్ నందు నిర్వహించిన వికసిత్ సంకల్ప సభలో పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మట్టం శాంతకుమారి,జిల్లా ఇంచార్జి గంగయ్య అన్నారు.

వికసిత్ సంకల్ప సభ నియోజకవర్గ కో కన్వీనర్ కారం ధారయ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతకుమారి, గంగయ్య మాట్లాడుతూ నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశాన్ని ఆర్థికంగా నాలుగవ స్థానంలో నిలబెట్టిన ఘనత మోదీ కి దక్కుతుందని అన్నారు.అన్ని రంగాల్లో దేశం ప్రధమ స్థానంలో నిలుస్తుందని చెప్పారు.మోదీ చేస్తున్న అభివృద్ధికి,సంక్షేమ ఫలాలను ఆకర్షిస్తూఎటపాక మండలం గొమ్ముకొత్తగూడెం, చలంపాలెం, కొత్తూరు, నారాయనపురం అయ్యవారిపేట, రాఘవాపురం, నల్లకుంట, కుసుమనపల్లి గ్రామల నుండి మోదుగు పెరమయ్య, శ్రీనివాస్ ఆధ్వర్యంలో 420 మంది పార్టీకి ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరారు.వారిని స్వాగతిస్తూ శాంత కుమారి, గంగయ్య పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నోముల రామారావు, జిల్లా నాయకులు పాయం వెంకయ్య,బొల్లా ప్రసాద్, చింతాదుర్గారావు, మోదుగు పెరమయ్య,రమణా రెడ్డి,సుప్రజ,నోముల సత్యనారాయణ, పవన్,కృష్ణార్జునరావు ముత్యల రాంబాబు,వెంకట రమణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేస్ యాప్ ఒత్తిడితో అంగన్వాడీ కార్యకర్తలకు తలనొప్పులు..!

### సమగ్ర పోషణకు ఉద్దేశించిన యాప్... భారం అయ్యిందని వాపోయే కార్యకర్తలు

**ఉంగుటూరు పెన్ పవర్, జూలై 3 :** పౌష్టికాహారం అందిస్తూ, విద్యను పరిచిస్తూ సమాజానికి వెన్నెముకలుగా నిలిచే అంగన్వాడీ కార్యకర్తలు ఇప్పుడు ఓ కొత్త సమస్యతో తలెత్తుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పేస్ యాప్' కారణంగా వారు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి ముఖ ఆధారిత గుర్తింపు విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. లబ్ధిదారుల ఫోటోలను సేకరించి, పోషణ ట్రాకర్ యాప్‌లో అప్లోడ్ చేయడం తప్పనిసరి చేసింది. కానీ, ఇది ఆచరణలో మాత్రం అంగన్వాడీ కార్యకర్తలకు కొత్త తలనొప్పిగా మారింది.

**ఫోన్ల సమస్య, నెట్ లేక ఇబ్బంది :**

అధికభాగం అంగన్వాడీ సెంటర్లకు ఇప్పటివరకూ సరఫరా చేసిన ఫోన్లు తక్కువ కాన్ఫిగరేషన్‌తో ఉండటంతో, ఫోటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయడంలో సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. అంతేకాకుండా మారుమూల గ్రామాల్లో నెట్ సిగ్నల్ సరిగాలేక యాప్‌లో పనులు పెండింగ్‌లో చూపిస్తున్నాయని, అందుకే తమపై అధికారులు ఒత్తిడి తెస్తున్నారని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఓటీపీ సమస్యలు.. ఖర్చుతో కంగారు :**

చాలా లబ్ధిదారులు మొబైల్ నంబర్లు మార్చడం వల్ల ఆధార్‌కు లింక్ చేసిన నంబర్లకు ఓటీపీలు రావడం లేదు. ఫలితంగా, అంగన్వాడీ కార్యకర్తలు వారి ఇంటి వద్దకు వెళ్లి, లేదా వారిని కేంద్రాలకు రప్పించి కొత్తగా ఫోటోలు తీసి నమోదు చేయాల్సి వస్తోంది. వైఫై లేక, మొబైల్ డేటా ఉండక చాలామంది సొంత ఖర్చుతో ఫైబర్‌నెట్ కనెక్షన్ తీసుకుంటున్నారని, కనీసం నెలకు డేటా రీఛార్జ్ ఖర్చు కూడా ప్రభుత్వమే భరించాలని వారు కోరుతున్నారు.

**పుస్తకాల్లో వివరాలు ఉన్నా... పేస్ యాప్ ఎందుకు?**

"మేము ప్రతిరోజూ అట్టెండెన్స్ బుక్స్‌లో వివరాలు నమోదు చేస్తున్నాం. అన్ని నిబంధనలు పాటిస్తున్నాం. అలాంటప్పుడు ఈ యాప్ భారం ఎందుకు?" అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పాత



ఫోన్ల స్థానంలో అధిక సామర్థ్యం గల మొబైల్ ఫోన్లు ఇవ్వాలని, డేటా రీఛార్జ్ ఖర్చును ప్రభుత్వం భరించాలని అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

**ఏలూరు, భీమడోలు పరిధిలో 401 కేంద్రాలు... :**

ఏలూరు, భీమడోలు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 401 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో గర్భిణులు 1,888, బాలింతలు 1,633, చిన్నారులు 22,275 మంది లబ్ధిదారులున్నారు. వీరందరికీ పౌష్టికాహారం అందించడమే కాకుండా, ఇప్పుడు వాటిని మొబైల్ యాప్ ద్వారా రికార్డు చేయాల్సిన బాధ్యతా కూడా కార్యకర్తలపై పడింది.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలి



**- మండల వ్యవసాయ అధికారిణి సుధామాధురి**

**కిర్లంపూడి, పెన్ పవర్,జులై 3 :** మండలంలోని రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని మండల వ్యవసాయ శాఖ అధికారులు నాగం సుధా మాధురి విత్తన షాపు యజమానులను ఆదేశించారు.గురువారం కిర్లంపూడి మండలంలోని పలు విత్తన షాపులను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా నాగం సుధామాధురి మాట్లాడుతూ విత్తన డీలర్లు ప్రభుత్వ ఆదేశానుసారంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని. షాపులో ఉన్న విత్తనాలు లాస్ట్ నెంబర్ వారీగా మొలక శాతం కట్టిన తర్వాత, 85 శాతం కన్నా ఎక్కువ మొలకశాతం ఉన్న నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని తెలియజేశారు. విత్తనాలతో పాటుగా షాపునందు ధరలు పట్టిక తప్పనిసరిగా ఉంచాలన్నారు రైతుకు విత్తనం కొనుగోలు రసీదు ఇవ్వాలని డీలర్లను ఆదేశించారు. రైతులు విత్తన శుద్ధి చేసిన తర్వాత మాత్రమే నాటుకోవడం వలన విత్తనం ద్వారా వచ్చే తెగులును నివారించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించవచ్చని ఈ సందర్భంగా రైతులకు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.



## 850 ఎకరాల వరి భూములకు నీటి సంక్షోభ భయం..!

**(3వ పేజీ తరువాయి)** ఆయకట్టుకు సాగునీరు అందే ఈ టన్నెల్ బ్రిటిష్ కాలంలో నిర్మితమైంది. దాదాపు 15 ఏళ్ల క్రితం పాడైపోయిన ఈ టన్నెల్‌ను నీటి సంఘాల సహకారంతో పునర్నిర్మించారు. మూడు తూములు ఏర్పాటు చేసి వరుసగా సాగు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం వంతెన మూసివేతతో భారీ వాహనాలన్నీ కాలువ గట్టు రహదారి వైపు మళ్లించడంతో ఆ అండర్ టన్నెల్ వద్ద పెద్ద ఎత్తున వాహనాలు తిరుగుతున్నాయి. ఇలాంటి భారీ వాహనాల రాకతో టన్నెల్ దెబ్బతిన్నా సాగునీరు నిలిచిపోనుంది. దీంతో వేలాది మంది రైతులు నీటి సంక్షోభ భయంతో ఉన్నారు. గ్రామస్తులు, రైతులు అందుకే పంచాయతీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని బరువైన వాహనాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఒక విద్యార్థి.. ఒక టీచర్ కథనానికి పెన్ పవర్‌లో విశేష స్పందన



**(3వ పేజీ తరువాయి)** యంత్రాంగం చొరవ చూపింది. ఆర్యవటం గ్రామంలో ఎంపీడీవో జే. రాంబాబు, మండల విద్యాశాఖ అధికారి డి. డేవిడ్, గ్రామ సర్పంచ్ వను సూర్యవతి, జడ్పిటిసి వనం వెంకట సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి కే. సూరిబాబు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, యువత కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఆ పాఠశాలను నిలబెట్టడానికి చురుకైన చర్చలు జరగ్గా, "మీ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాట చూపుదాం" అంటూ గ్రామ యువత స్వచ్ఛందంగా ముందుకు రావడం విశేషం. ఇప్పటివరకు కేవలం ఒక విద్యార్థి మాత్రమే విద్యనభ్యసిస్తున్న ఆ పాఠశాలకు మరికొంతమంది విద్యార్థులను చేర్చేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి ఈ ప్రయత్నంలో భాగమయ్యారు. స్కూల్ పునరుజ్జీవానికి అధికార యంత్రాంగం, గ్రామస్తులు, యువత ఒకతాటిపై నిలిచిన ఈ దృశ్యం గ్రామ విద్యారంగానికి కొత్త జోష్ ఇచ్చింది.పెన్ పవర్ లో వచ్చిన కథనం పట్ల స్థానిక ప్రజలు, అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. "ఒక కథనం మార్పుకు నాంది పలికిన ఉదాహరణ ఇది" అని పలువురు అభిప్రాయపడ్డారు. పాఠశాల పునరుజ్జీవానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, గ్రామంలో విద్యా దీపం ఇంకా ప్రగల్భంగా వెలిగించాలని అధికారులు ఆకాంక్షించారు. స్కూలు ప్రాంగణంలో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు , విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులు కూటమి నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. స్కూల్ సుందరీకరణ జరిగితే మా పిల్లను చదివించేందుకు ముందుకు రావడం జరుగుతుందని విద్యార్థులు తల్లిదండ్రులు పేర్కొన్నారు. దీంతో ఆర్య వట్టం గ్రామంలో ఉన్న పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది తదితరులు స్కూల్ అభివృద్ధికి మా వంతు సహకరించేందుకు మేము సిద్ధం అంటూ పలువురు యువత ముందుకు వచ్చేందుకు మేము సైతం అంటూ గ్రామస్తులకు ఉత్తేజం కలిగించారు.ఎంపీడీవో తో పాటు, కూటమి నాయకులు కోట తాతబ్బాయి, పెంకే అప్పారావు,చందాల ఆదినారాయణ, రాయుడు సత్తిబాబు, బాబి,కాదా గణేష్, కురుపూడి దొరబాబు,కొల్లి హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేలంక సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం



**కిర్లంపూడి, పెన్ పవర్,జులై 3 :** నేడు కిర్లంపూడి మండలం వేలంక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడనుండనున్నట్లు జగ్గంపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరభద్ర రావు ఒక ప్రకటనలో తెలిపారు. వేలంక సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు , కిర్లంపూడి,చిల్లంగి, జగపతినగరం గ్రామాలలో విద్యుత్తు తీగల వెంబడి చెట్లు కొమ్మలు తొలగించే కార్యక్రమం చేపట్టడం వలన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తును నిలిపి వేయడం జరుగుతుందన్నారు. ఈ విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## కొమ్ముగూడెంలో సహకార దినోత్సవం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 3 :** తాడేపల్లిగూడెం మండలం కొమ్ముగూడెంలో సహకార దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార సహకార అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసమే సహకార సంఘాలు పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కొమ్ముగూడెం సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు అందించే సేవలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ మేనేజర్ కే.శ్రీనివాసరావు, ఇంచార్జ్ లక్ష్మీకాంతం, కొమ్ముగూడెం సీఈవో సిహెచ్ కృష్ణ శర్మ పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందరావు



**అల్లవరం, పెన్ పవర్, జులై 03 :** అల్లవరం మండలం, గూడల గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డీసీఎంస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, గుడాల టిడిపి గ్రామకమిటి అధ్యక్షులు పంపిరెడ్డి కాశీ, మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, వేగిరాజు వెంకటరాజు, నడింపల్లి సుబ్బరాజు, పచ్చిమాల ఏడుకొండలు, పోలిశెట్టి భాస్కరరావు, అల్లూరి గోపాలకృష్ణంరాజు, వస్క ఏడుకొండలు, తాటికాయల సుధీర్, పోలిశెట్టి నాయుడు, మూలపర్తి రమణ, అయితాబత్తుల శ్రీను, గేదడా శ్రీను, గోడి సత్తిబాబు, కొల్లు విష్ణుమూర్తి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఈ ప్రాంతాల్లో కరెంటు కట్

**టీ నర్సాపురం, పెన్ పవర్, జూలై 3 :** టీ నర్సాపురం మండలంలో శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జంగారెడ్డిగూడెం డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ గురువారం తెలిపారు. టీ నర్సాపురం మండలం తిరుమల దేవి పేట, మక్కినవారి గూడెం, టీ నర్సాపురం సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం కరెంటు లైన్ ఇరువైపులా చెట్లనుకటింగ్ చేసి తొలగించే కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఆయా సబ్ స్టేషన్ లో పరిధిలో శుక్రవారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామన్నారు.

## తాళాలు వేసిన రైతులు




**టీ నర్సాపురం, పెన్ పవర్, జూలై 3 :** డిపాజిట్ సొమ్ము చెల్లించడం లేదని ఆగ్రహించిన రైతులు టీ నర్సాపురం సహకార సంఘ కార్యాలయానికి గురువారం తాళాలు వేశారు. కాల పరిమితి పూర్తయిన డిపాజిట్లకు సొమ్ము చెల్లించాలని డిమాండ్ చేశారు. డిపాజిట్లు సొమ్మును గతంలో లోను బాకీలకు జమ చేసుకునేవారని కానీ ఇప్పుడు అలా కూడా జమ చేసుకోవడం లేదని డిపాజిట్ దారులు ఆవేదన వ్యక్తం చేశారు డిపాజిట్ సొమ్ము చెల్లించే వరకు కార్యాలయ కార్యకలాపాలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**టీ నర్సాపురం, పెన్ పవర్, జూలై 3 :** రాజుపోతేపల్లి గ్రామానికి చెందిన ఉండవల్లి సూర్యచంద్రంకి ఇటీవల హార్ట్ ఆపరేషన్ జరిగింది. ఈ సమస్య స్థానిక నాయకులు దావులూరి సూర్యనారాయణ , గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దిపాటి కనకదుర్గారావు రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరావు తెలియపరచగా ఆయన ద్వారా ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కూమార్ దృష్టికీ తీసుకుని వెళ్ళడం జరిగిందని తెలిపారు, ఆయన స్పందించి సీఎం రీలీప్ ఫండ్ చెక్కును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరావు ద్వారా అ కుటుంబానికి అందజేశారు, ఈ కార్యక్రమంలో రాజుపోతేపల్లి సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ దావులూరి సూర్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దిపాటి కనకదుర్గారావు, సూరెడ్డి శేఖర్, కొల్లి బుజ్జియ్య, చిలకా బాలయ్య, చిలకా రామరావు, తాడేపల్లి బాలస్వామి, నత్తా నగరాజు, గుడిదల యేసు మందపాటి జన్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు వ్యక్తులకు రూ. 30 వేలు సాయం చేసిన మంత్రి సుభాష్



**కె.గంగవరం పెన్ పవర్ జూలై 3 :** కెగంగవరం మండలంలోని కుందూరు గ్రామానికి చెందిన ముగ్గరికి, అముజూరు గ్రామానికి చెందిన ఒకరికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సహాయం చేసి ఆపన్న హస్తం అందించారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి వెళ్లిన మంత్రి సుభాష్ కు ఆ గ్రామాల్లో పలువురు అనారోగ్యం,ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని కూటమి పార్టీ నాయకులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే మంత్రి సుభాష్ స్పందిస్తూ శనివారపు మని రాజుకు 10 వేలు, కాకినాడ చిట్టియ్యకు 5 వేలు, చాపల చిన్న వీర్రాజుకి 5 వేలు, అముజూరు కు చెందిన ఖండవల్లి శ్రీధర్మ తేజకు 10 వేలు వెరసి 30 వేల రూపాయలు వారి వైద్య ఖర్చుల నిమిత్తం చెక్కు రూపంలో అందించారు. కష్టం అని తెలిసిన వెంటనే ఆర్థిక సహాయం అందించిన మంత్రి సుభాష్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సుభాష్ వెంట పలువురు కూటమి పార్టీ నాయకులు ఉన్నారు.

## అల్లరి చిల్లరగా తిరిగి న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు

- జగ్గంపేట సిఐ,వై ఆర్.కె.శ్రీనివాస్



**కిర్లంపూడి,పెన్ పవర్,జూలై 3 :** అల్లరి చిల్లరగా తిరిగి గ్రామాల్లో న్యూసెన్స్ సృష్టిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జగ్గంపేట సిఐ,వైర్ కె.శ్రీనివాస్ హెచ్చరించారు. రాత్రి సమయాలలో అల్లరి చిల్లరగా తిరిగి భయానక వాతావరణ సృష్టించే వారిపై కఠిన తీసుకోవాలని జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశించడంతో 5 గురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కిర్లంపూడి మండలం రామ కృష్ణాపురం గ్రామంలో అల్లరి చిల్లరగా తిరుగుతూ భయానక వాతావరణం సృష్టించిన గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తిపైనా పిఠాపురం మండలం విరవ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులపైనా వీరవరం గ్రామానికి చెందిన ఒక వ్యక్తిపైనా బైండోవర్ కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా రాత్రి సమయాల్లో అనవసరంగా అల్లరి చిల్లరిగా తిరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎస్సై జి సతీష్ పాల్గొన్నారు.

# కూటమి ఏడాది సుపరిపాలనలో పరుగులు పెట్టిన అభివృద్ధి, సంక్షేమం : రాజ్యసభ సభ్యులు సానా సతీష్





**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 3 :** కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు విజయం రాష్ట్ర ప్రజలకు అంకితమని, వారి సంక్షేమమే ధ్యేయంగా భవిష్యత్తు పాలన ఉంటుందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూలై 2వ తేదీ నుంచి ప్రారంభమైన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట మండలం నరేంద్ర పట్నం గ్రామంలో కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించారు.

అలాగే ప్రజాభిప్రాయాలు సేకరించి మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ సందర్భంగా సతీష్, నవీన్ మాట్లాడుతూ గత ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని కరపత్రాలు పంచుతూ వివరించారు. 2014-2019లో అభివృద్ధి, సంక్షేమం రెండూ చేసినా, ప్రజలకు సరిగా చెప్పలేకపోయిన కారణంగా 2019లో పార్టీకి నష్టం కలిగిందని గుర్తుచేశారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని, చేసిన ప్రతి మంచి పనిని ప్రజల్లోకి తీసు కెళ్తున్నామన్నారు. వైసీపీ హయంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని, కానీ ఇప్పుడు పారిశ్రామిక వేత్తలు తిరిగి విశ్వాసంతో నవ్యాంధ్రలో రూ.9.34 లక్షల కోట్లతో పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. వీటి ద్వారా 8.5 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు.

గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావడం కూటమి ప్రభుత్వ ఘనత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద స్థాయిలో 65 లక్షల మందికి పింఛన్లు అందిస్తుండగా, ఇందుకు ఏడాదికి రూ.34 వేల కోట్లు ఖర్చవుతున్నట్లు చెప్పారు. సూపర్ 6 హామీలలో భాగంగా తల్లికి వందనం పథకం కింద 67.27 లక్షల విద్యార్థులకు నగదు జమ చేశామని, దీపం -2 కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలు, డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసాకు రూ.250 కోట్లు, 204 అన్నా క్యాంటీన్లు ద్వారా రూ.5 కే నాణ్యమైన భోజనం,అర్చకులకు, నాయి బ్రాహ్మణులకు, పాస్టర్లకు, ఇమామ్ మౌజన్లకు గౌరవ వేతనాలు అందిస్తున్నట్లు సతీష్ , నవీన్ వెల్లడించారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని, జరుగుతున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లి వారి దీవెనలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తోట నవీన్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, బస్వా చినబాబు, పాండ్రంగి రాంబాబు, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జీపు జాతా



**తాడేపల్లిగూడెం , పెన్ పవర్, జూలై 3 :** నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై కార్మిక సమస్యల పరిష్కారానికై జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జె ఎన్ వి గోపాలన్ పిలుపు నిచ్చారు. సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జూలై 9 దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా జీపు జాతా ను స్థానిక బ్రహ్మానందరెడ్డి మార్కెట్ వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షులు గోపాలన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ జాతాను ఉద్దేశించి గోపాలన్, జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు మాట్లాడుతూ జులై 9 వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు దేశవ్యాప్తంగా 11 జాతీయ కార్మిక సంఘాలు, రాష్ట్ర ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కార్మికులు సంయుక్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం, 2020 కరోనా విపత్తు లో పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి, పార్లమెంట్ లో చర్చలు జరపకుండా నాలుగు లేబర్ కోడ్ లు ఆమోదించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్ లు అమల్లోకి వచ్చిన తర్వాత కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు కాని,రెండు సంవత్సరాలకు. ఒకసారి అగ్రిమెంట్ చేసుకునే హక్కు కాని,సమ్మె చేసే హక్కు గాని, కోల్పో తామని ఆవేదన వ్యక్తం చేశారు. యజమానులకు అనుకూలంగా కార్మిక చట్టాలు మార్పు చేయడం కార్మిక వర్గం సహించదు అని ఈ విధానాలను సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని వారు తెలిపారు.నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, కార్మికులందరికీ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, కూటమి ప్రభుత్వం 8 గంటలు నుండి 10 గంటలకు పనిదినం పెంపును రద్దు చేయాలని, విశాఖ స్టీల్, ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలని,అధిక ధరలు అరికట్టాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు సమాన పనికి,సమాన వేతనం ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 45 కోట్లమంది అసంఘటిత కార్మికులు ఉన్నారని, అందులో తొమ్మిది కోట్ల మందికే అరకొర సదుపాయాలు ఉన్నాయని,మిగతా 36 కోట్లమంది కి ఎటువంటి సదుపాయాలు లేవని వారు స్పష్టం చేశారు.ఈ జీపుజాతా కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జవ్వాది శ్రీను,కరెడ్ల రామకృష్ణ, జిల్లా మహిళా నాయకురాలు అజేయ కుమారి,హసీనా, సత్తి కోదండ రామిరెడ్డి,చల్లా చంద్రరావు, చిటికిన రాము, నరమాల కృష్ణ,యాసరపు ఎర్రి నాయుడు, దేశంశెట్టి సతీష్, పులిమంతుల రమణ,కుంచంగి నానాజీ, గొర్రెల రాజు,ఏపూరి శ్రీను మరియు స్థానిక సిఐటియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వికసిత్, సంకల్పసభ విజయవంతం

- వి.ఆర్.పురం కూనవరం బి.జె.పి.నాయకులు - ఐ.వి.వి.ప్రసాద్,ద్వారా ముప్పై కుటుంబాలు చేరిక






**వి.ఆర్.పురం పెన్.పవర్.జూలై 3 :** వికసిత్,సంకల్పసభ కూనవరం మండలం టేకులబోరు ఉదయ బాస్కర్,సినిమా హల్‌లో గురువారం బి.జె.పి.జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి బి.జె.పి.నాయకులు ఆద్వర్యంలో ఘనంగా వికసిత్, సంకల్పసభ విజయవంతంగా నిర్వహించడం జరిగింది.అనంతరం బి.జె.పి.జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి నాయకత్వంలో బి.జె.పి ఒ.బి.సి.జిల్లా ప్రదాన కార్యదర్శి ఐ.వి.వి.ప్రసాద్, ఆద్వర్యంలో అన్నవరం గ్రామం నుండి బి.జె.పి.పార్టీ లోనికి సుమారు ముప్పై కుంటుంబాలు రావడంతో వారికి కండవాలు వేసి పార్టీ లోనికి ఆహ్వానించారు. అన్నవరం గ్రామస్థులు మా గ్రామాన్ని 41:15 కాంటూరులో చేర్చాలని కోరుతూ బి.జె.పి.జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి,కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.జె.పి.జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి మాట్లాడుతూ అన్నవరం గ్రామస్థుల సమస్య లను ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తో మాట్లాడతానని,హామీ ఇచ్చారు. మండలంలోని ముంపులో ఉన్న గ్రామాల ప్రజల సమస్య లను డిల్లీలో ఉన్న పెద్దలు దృష్టికు తీసుకు వెళ్లాతానని, అన్నారు.ఈ కార్యక్రమంలోవి.ఆర్.పురం కూనవరం మండలాల బి.జె.పి. నాయకులు పాయం వెంకయ్య నోముల రామారావు, ముత్యాల రాంబాబు బి.జె.పి.నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు ఆలయాలను సందర్శించిన ముద్రగడ కుటుంబ సభ్యులు



**కిర్లంపూడి,పెన్ పవర్ జూలై 3 :** మండల కేంద్రమైన కిర్లంపూడి లో ఉన్న పలు ఆలయాలను గురువారం మాజీ మంత్రి, రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన కిర్లంపూడి లో ఉన్న నూకాలమ్మ అమ్మవారి ఆలయాన్ని,ఉమా వైద్యనాథేశ్వర స్వామి ఆలయాన్ని,వేణుగోపాల స్వామి ఆలయాన్ని సందర్శించి ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్రగడ కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు సాదరంగా ఆహ్వానించి ఆశీర్వచనాలు అందజేయడమే కాకుండా, తీర్థ ప్రసాదములు అందజేశారు.



## కాజులూరు ఉన్నత పాఠశాలలో మెడికల్ క్యాంప్

### విద్యార్థుల ఆరోగ్యానికి గొప్ప సహకారం



**కాజులూరు, జూలై 3 పెన్ పవర్ :** ఇండియన్ క్రిస్టియన్ డే సందర్భంగా కాజులూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్, ఏఐసీసీ వారి ఆధ్వర్యంలో కాజులూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాన్ష్ ఐ కేర్, కాజులూరు, భాగ్యశ్రీ డెంటల్ కేర్, గొల్లపాలెం, డా. పి. జాషువా (జనరల్ మెడిసిన్) వారి సహకారంతో విద్యార్థులకు కంటి పరీక్షలు, దంత పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులందరికీ అరటిపండ్లు కూడా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి మాట్లాడుతూ మండల పాస్టర్స్ ఫెలోషిప్ వారు ముందుకు వచ్చి విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలా సేవ చేయడం శ్లాఘనీయమని తెలిపారు. అలాగే పాఠశాలకు అవసరమైన బ్లూటూత్ సౌండ్ సిస్టమ్ అందించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి, స్టాఫ్ సెక్రటరీ కె. హరినాథ్, ఫెలోషిప్ నాయకులు రెవ. ఎ.పాల్ రాజ్ కమల్, రెవ.ఎం.జోయల్ రాజు, రెవ. బి ఇ బిల్లీ గ్రాహం, రెవ. సైమన్, రెవ. ఎం.జాకబ్ రాజు, రెవ.కె. కరుణాకర్, రెవ. టి బర్నబాస్, రెవ. పాల్ సన్, రెవ. సుధాకర్ పాల్గొన్నారు.

## రెండో రోజు సుపరిపాలనలో తొలి అడుగు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూలై 3 :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగే సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని రెండో రోజు తాడేపల్లిగూడెంలో గురువారం నిర్వహించారు. తాడేపల్లిగూడెం మండలం మెట్ట ఉప్పరగూడెంలో, పెంటపాడు మండలం కోరుమిల్లిలో, తాడేపల్లిగూడెం పట్టణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదికాలం అయిన సందర్భంగా ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాలు రూపంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సమాఖ్య చైర్మన్ వలవల బాబ్జి, ఖాదర్ షరీఫ్, తాడేపల్లిగూడెం నియోజకవర్గ అబ్జర్వర్ నక్కా చిట్టిబాబు, టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు, కిలపర్తి వెంకటరావు, దాసరి అప్పన్న, పరిమి రవికుమార్, వాడపల్లి సుబ్బరాజు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకినాడకు కళలకు పూర్వ వైభవం తీసుకురావాలని కృషి

- రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు
- నట సౌరభ ఎస్వీ రంగారావు జయంతి సందర్భంగా ఘన నివాళులు



**కాకినాడ, జూలై 3 పెన్ పవర్ :** కాకినాడకు కళలకు పూర్వ వైభవాన్ని తీసుకురావడం కోసం కృషి చేస్తామని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారు తెలిపారు. గురువారం ఉదయం కాకినాడ నగరంలోని ఐదు బిల్డింగ్ సెంటర్ వద్ద ఆంధ్ర కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో జరిగిన నట సౌరభ, నటకిరీటి ఎస్వీ రంగారావు జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ పెరబత్తుల రాజశేఖర్ గారు ఎస్వీ రంగారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సానా సతీష్ బాబు మాట్లాడుతూ, ఎస్వీ రంగారావు గారి పేరుతో ఉత్తమ అవార్డు ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇవ్వించే విధంగా కృషి చేస్తామని అన్నారు. అలాగే, సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఎస్వీ రంగారావు సర్కిల్ ను అభివృద్ధి చేయడానికి తక్షణమే చర్యలు ప్రారంభిస్తామని తెలిపారు.ఎంపీ సానా సతీష్ బాబు గారు మాట్లాడుతూ కళలకు గర్వకారణమైన కాకినాడకు పూర్వ వైభవం తీసుకురావడం కోసం అన్ని విధాలా కృషి జరుగుతోందని అన్నారు. ఎమ్మెల్సీ పెరబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఎస్వీ రంగారావు గారికి భారత రత్న అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.కార్యక్రమంలో ఆంధ్ర కాపు సద్భావన సంఘం అధ్యక్షులు వి.వై. దాసు, నాయకులు బసవ ప్రభాకర్, పి.ఎ. గౌరిశంకర్, రత్నం రాజా, సేతు మాధవరావు, చిట్నీడి శ్రీనివాస్, పుల్ల మురళి, తిరుమల రావు, రాజారపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యకర సమాజం



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 3 :** పరిశుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యకర సమాజం సాధ్యమని కాకినాడ జిల్లా పంచాయతీ అధికారి వి. రవికుమార్ అన్నారు. మండల పరిధిలోని జి.రాగంపేట, దివిలి, చదలాడ గ్రామాల్లో గురువారం పర్యటించి తడి చెత్త, పొడి చెత్త సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అనంతరం గ్రామంలో చెత్త వాహనాల పనితీరును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరు మండలంలో సుపరిపాలన తొలి అడుగు"కు విశేష స్పందన





**కాజులూరు, జూలై 3 పెన్ పవర్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు కాజులూరు మండలంలో గురువారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. ప్రభుత్వ పరిపాలనలో గత సంవత్సరం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేర్చడం, అవగాహన పెంపు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. సెలపాక, మంజేరు గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణ మూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తణుకు వాడ, గొల్లపాలెం గ్రామాల్లో ఆయన సుమారు ప్రతి ఇంటికి వెళ్లి పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాల సారాన్ని సామాన్య ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. మంజేరు గ్రామంలో దడాల నాగార్జున, పుణ్యమంతుల రామకృష్ణ నేతృత్వంలో ఇంటింటా ప్రచారం జరిగింది. సలపాక గ్రామంలో సర్పంచ్ పోతుల గనిరాజు, సీనియర్ నాయకులు పోతురాజు భీమారావు ఆధ్వర్యంలో పార్టీ కరపత్రాలను పంచి సూపర్ సిక్స్ పథకాల అమలును వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. తణుకు వాడలో పితాని సతీష్, వళ్ళు అర్జున్ రావు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం కొనసాగింది. ప్రజలు ఈ కార్యక్రమానికి సానుకూలంగా స్పందించి, పథకాలపై తమ అభిప్రా యాలు, సూచనలు వ్యక్తం చేశారు. ప్రజల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల పై విశ్వాసం పెంపు, అమలు తీరుపై ఫీడ్‌బ్యాక్ సేకరించడం ద్వారా ఈ తొలి అడుగు కార్యక్రమం కొనసాగనున్నది. ప్రజల సాక్ష్యంతో సుపరిపాలన లక్ష్యాలను సాధించేందుకు పార్టీ నాయకత్వం కృషి చేస్తున్నది.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి

### - ఉత్సాహంగా రాష్ట్రం సుపరిపాలనలో తొలి అడుగు





**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 3 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధించిందని, అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలో తొలి అడుగు ముందుకు వేసిందని పలువురు టిడిపి నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఆదేశాల మేరకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పర్యవేక్షణలో మండలంలోని ముక్కోలు సింహాద్రిపురం సోమవరం గ్రామాల్లో టిడిపి క్లస్టర్ ఇంచార్జిలు వీరంరెడి కాశీబాబు కుర్ల చిన్నబాబు పాటంశెటి మురళీకృష్ణ టిడిపి మండల అధ్యక్షుడు చదరం చంటిబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం చూపరిపాలలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, పాల్గొన్న ఈ కార్యక్రమాల్లో కాకిలేటి రాయడు, బుజ్జి, కందా సత్యానందం, సోమవరం గ్రామ టిడిపి అధ్యక్షుడు మంచికంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు గంధం ఈశ్వరరావు, జ్యోతుల రాంబాబు, మాజీ ఎంపిటిసి గొడే దొరబాబు, కంటా శ్రీను, కాళ్ళ వెంకటేష్, యడ్ల కృష్ణ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పర్యవేక్షణా లోపమే : సీపీఎం



**శ్రీకాళహస్తి - పెన్ పవర్, జూలై 3 :** అధికారుల పర్యవేక్షణా లోపం కారణంగానే ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య విమర్శించారు. గురువారం ఉదయం జెర్రి పడిన ఉప్మా తిని అస్వస్థకు గురై స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీసీ ఉమెన్స్ హాస్టల్ ఇంటర్ విద్యార్థినులను సీపీఎం నేతలు పరామర్శించారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెనూని మార్చిందే కానీ, అధికారుల తీరును కాదని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనాన్ని రోజుకో అధికారి తనిఖీ చేయాల్సి ఉన్నా, ఆ దిశగా ఎవరూ అడుగులు వేయడం లేదని మండిపడ్డారు. పది రోజుల కిందట బీసీ బాలుర హాస్టల్లో విషాహారం తిని 16 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారనీ, నాలుగు రోజుల కిందట జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఉడకని వెజిటబుల్ బిర్యానీ తినలేక విద్యార్థులు అర్థాకలితో అలమటించిన సంఘటనలు చేసుకున్నాయని గుర్తు చేశారు. ఆ రెండింటిని మరువకనే మరో బీసీ హాస్టల్లో జెర్రీ పడిన ఉప్మాను విద్యార్థినులకు అందజేయడం దురదృష్టకరమన్నారు. ఇదంతా ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపం కారణంగానే జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలోని సంక్షేమ హాస్టలన్నిటినీ దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు సుధీర్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారనీ, జరుగుతున్న సంఘటనలకు ఆయన సమాధానం చెప్పాలని నిలదీశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసే భోజన నాణ్యత మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, వేణు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా కామయ్యకోడు మంచినీటి పథకం

## శుభ్రతలేని చెరువు.. కుళాయిలకు టాప్‌లు లేనివైనం..





**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 4 :** రెండు దశాబ్దాలుగా మాచవరం గ్రామ ప్రజలు తాగునీటికి తహతహలాడుతున్నారు. 2003లో మాచవరం పంచాయతీ పరిధిలోని పోతాయిలంక, కామయ్యకోడులో తాగునీటి పథకం పనులు ప్రారంభించారు. అప్పటి నుండి దఫ దఫాలుగా పనులు చేస్తూ 20 ఏళ్ళు కాలయాపనచేసారు. రమారమీ రూ. 10కోట్లు పైబడి నిధులు వెచ్చించారు అయినప్పటికీ తాగునీటి పథకం పనులు అసంపూర్తిగా నే దర్శనమిస్తున్నాయి. తాగునీటి చెరువు కలుషితమైపోయింది. ఈ చెరువు చుట్టూ రక్షణగా ప్రహరి గోడ కాని, పెన్సింగ్ కాని లేకపోవడంతో చెరువులో మద్యం సీసాలు, ఇతర వ్యర్థాలు వేయడంతో నీరు కలుషిత మౌతుంది. అలాగే మంచినీరు ప్రాంగణంలో తుప్పలు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి పరిసరాలు అధ్వాన్నంగా ఉన్నాయి. గన్నవరం గోదావరి నుండి జలాలతో చెరువును నింపి ఆ నీరును శుద్ధిచేసి ప్రజలకు అందిస్తామని చెప్పిన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పుడు స్థానిక చెరువు వద్ద విద్యుత్ మోటరులతో బోరులు ఏర్పాటుచేసి భూగర్భజలాలను చెరువులో నింపడం విశేషం. అలాగే పైపులైను ద్వారా ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసి శుద్ధి నీటిని అందిస్తామని చెప్పారు అయితే వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. పంచాయతీ పరిధిలోని భారత్ నగర్, డైలీమార్కెట్ మెట్లకాలనీ, నాగాబత్తులవారిపాలెం, కోఠివారి అగ్రహారంలలో అంతకుముందు ఏర్పాటు చేసిన కుళాయి లకు టాపులు లేకపోవడం విశేషం. అలాగే ఇంకా కొన్ని ప్రాంతాలలో పైపులైన్ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. మంచినీటి పథకంలో చెరువు చుట్టూ రక్షణ గోడలేక నీరు కలుషిత నీరు ఉందని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. చెరువు చుట్టూ రక్షణ గోడ లేకపోవడం యితర ప్రమాదాలతో పాటు వ్యర్థాలు, మద్యం బాటిల్లు చెరువులో వేయడం లాంటి సమస్యలను పరిష్కరించి మాచవరం కామయ్యకోడు మంచినీటి పథకాన్ని ప్రారంభించాల్సి ఉందని ప్రజలు కోరుతున్నారు.







అయితే ఇలాంటిది ఏమీ పట్టించుకోకుండా అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు నేడు (శుక్రవారం) సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించడం విశేషం.

## పేద విద్యార్థులకు 25శాతం ఉచిత ప్రవేశాలను జూలై 9 లోపు పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్ షణ్మోహన్

### ఆదేశాలు పాటించని ప్రయివేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తప్పవు





**కాకినాడ, జూలై 3 పెన్ పవర్ :** విద్యాహక్కు చట్టం-2009 సెక్షన్ 12(1)(సి) ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద, బలహీన వర్గాల విద్యార్థులకు కేటాయించిన 25% ఉచిత ప్రవేశాలను జూలై 9వ తేదీ నాటికి ఖచ్చితంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి స్పష్టం చేశారు. ఈ ఆదేశాలను పాటించని పాఠశాల లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల యాజమా న్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇటీవల గ్రీవెన్స్ సెల్‌కు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉచిత ప్రవేశా లను నిరాకరించారని ఆందోళన వ్యక్తం చేస్తూ పిర్యాదులు అందిం చారని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పులు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం లాటరీలో సీట్లు కేటాయించబడిన విద్యార్థులకు ప్రవేశాలు ఇవ్వడం ప్రైవేట్ పాఠశాలల కర్తవ్యమని తెలిపారు. జూలై 10వ తేదీన జిల్లావ్యాప్తంగా పేరెంట్-టీచర్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఆలోపు ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేయాలని పాఠశాలల యాజమాన్యా లను ఆదేశించారు. లాటరీ ద్వారా సీటు కేటాయించ బడి కూడా ప్రవేశం నిరాకరించ బడిన ప్రతి విద్యార్థికి సంబంధించి స్పష్టమైన కారణాలతో మండల విద్యాధికారికి వివరణ ఇవ్వాలని సూచించారు. తిరస్కరించిన సీట్లను పున: పరిశీలించి అర్హులైన విద్యార్థులను మళ్లీ ఆయా పాఠశాలలకు కేటాయిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల ప్రతి నిధులు విజయకుమార్, సురేష్ లు మాట్లాడుతూ ఉచిత ప్రవేశాల ప్రక్రియలో ఎదురవు తున్న ఇబ్బందులను వివరించి, సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గడచిన మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ఉచిత ప్రవేశాలు కల్పిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ సంవత్సరం నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఆలస్యంగా రావడం వల్ల కొంత గందరగోళం ఏర్పడిందని పేర్కొన్నారు. సమావేశంలో డిఈఓ పి. రమేష్, సమగ్ర శిక్షా అభియాన్ ఎపిసి వేణుగోపాల్, ఎంఈఓలు, ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు. కలెక్టర్ చివరగా, ప్రస్తుత చట్టాన్ని పాటించకపోతే తప్పనిసరిగా చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మరోసారి స్పష్టం చేశారు.

## కాకినాడలో ఆగస్టు 1 నుంచి 20 వరకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ

### - సమగ్ర ఏర్పాట్లకు కలెక్టర్ ఆదేశాలు - వితరణశీలులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ, జూలై 3 పెన్ పవర్ :** విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుండి 20వ తేదీ వరకు కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ (డిఎస్ ఎ) స్టేడియం వేదికగా ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ జరగనుంది. ఈ నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లను సమగ్రంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సంబంధిత శాఖలను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కోర్టు హాలులో కలెక్టర్ షణ్మోహన్, ఆర్మీ రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ ఆర్.కే. సింగ్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కల్నల్ ఆర్.కే. సింగ్ మాట్లాడుతూ, అగ్నిపథ్ స్కీమ్ కింద జరిగే ఈ ర్యాలీకి శ్రీకాకుళం నుంచి కృష్ణా వరకు 13 జిల్లాలు, యానం నుండి దాదాపు 22,000 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకు న్నారని, వీరిలో సుమారుగా 10,000 మంది అభ్యర్థులు ర్యాలీకి హాజరవుతారని తెలిపారు. ర్యాలీ నిర్వహణకు 145 మంది ఆర్మీ సిబ్బంది కూడా ఉంటారని చెప్పారు. జిల్లా కలెక్టర్ అన్ని శాఖలను సమన్వయం చేసుకుని క్రమబద్ధమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. పోలీసుశాఖ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, కాకినాడ కార్పొరేషన్ త్రాగునీరు, పారిశుద్ధ్యం, మొబైల్ టాయిలెట్లు, విద్యుత్ దీపాలు, సీసీ కెమెరాలు, ఆర్డీవో బస ఏర్పాట్లు, ఆర్ అండ్ బి బారికేడింగ్, డిఎంహెచ్ఓ మెడికల్ సౌకర్యాలు, డిఈఓ ట్రాన్స్ లేటర్లు, అగ్నిమాపక శాఖ ఫైర్ టెండర్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. తగిన అవసరమైతే వాహనాలను డిసిటి, ఆహారం కోసం సివిల్ సప్లయిస్ ద్వారా సమన్వయం చేయాలని సూచించారు. కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, ర్యాలీ రోజుల్లో ప్రతి రోజూ సుమారు 800 మంది అభ్యర్థులు పాల్గొంటారని, వీరికి ఆహారం అందించేందుకు దాతలు, వితరణశీలులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఆసక్తి గల వారు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ దేవులనాయక్ (ఫోన్: 7702003535) ను సంప్రదించా లని తెలిపారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఓ జె. వెంకట్రావు, విభిన్న శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దగదర్తి మండలం వైసిపి నూతన కన్వీనర్‌కు గ్రీన్ సిగ్నల్



**కావలిపెన్ పవర్ జూలై 3:** కావలి నియోజకవర్గం దగదర్తి మండలం మండల కన్వీనర్ తాళ్లూరు ప్రసాద్ నాయుడు స్వరూపారాణి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో అధిష్టానం వైయస్సార్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది. వారి స్థానములో మండల కన్వీనర్ గా నియమించుటకు దగదర్తి మండలంలో ఉన్న ఎంపీటీసీలు తాళ్లూరి సరస్వతమ్మ కుమారుడు తాళ్లూరు శేఖర్ నాయుడు వెలుపోడు ఎంపిటిసి సభ్యురాలు మద్దెల రాజా భర్త మద్దెల దయాకర్ మరియు దామవరం ఎంపీటీసీ సభ్యులు వట్టికాళ్ల తిరుపతి యాదవ్ అన్నగారి కుమారుడు మాధవ తదితరులు కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సమావేశమై దగతి మండల కన్వీనర్‌గా నియమించుటకు సమీక్షా సమావేశం నిర్వహించి వారందరూ కలిసి వెలినని మహేష్ నాయుడును పేరును ఏకగ్రీవంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికి ఇవ్వడం జరిగింది. ఈ అంగీకారాన్ని అధిష్టానానికి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పంపించారు. దగదర్తి మండలానికి నూతన వైఎస్ఆర్సిపి కన్వీనర్గా వెలినేని మహేష్ నాయుడు ఎన్నికవడం ఖాయమని తెలిపారు.

## సుపరిపాలనలో బాబు ది కొత్త బెంచ్ మార్క్

### - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి





**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై 3 :** సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందించడం ద్వారా ఒక కొత్త బెంచ్ మార్క్ సెట్ చేసిందని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. శ్రీ కాళహస్తి పట్టణంలోని 31,32వ వార్డ్, దర్గామిట్ట నందు గురువారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో అందించిన సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు వివరించారు. పలువురు మహిళలతో మాట్లాడి పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలులో చిన్ని చిన్న సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరించి లబ్దిదారులకు సత్వర న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుపరిపాలనకు సంబంధించి సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం కొత్త బెంచ్ మార్క్ సృష్టించిందని బొజ్జల తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా వేల కోట్ల రూపాయిలను ప్రజా సంక్షేమానికి ఖర్చు చేస్తున్నట్లు, అలాగే సంపద సృష్టించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని వెల్లడించారు. శ్రీ కాళహస్తి నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లోనూ సీసీ రోడ్లుతో పాటు తారు రోడ్లు కూడా నిర్మించామన్నారు. ఒక్క అవకాశం అంటూ అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వ చర్యలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో 25 సంవత్సరాలు వెనక్కి పోయిందన్నారు. గత ప్రభుత్వ వేధింపులతో ఎందరో పెట్టుబడిదారులు తమ పరిశ్రమలను రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు తరిలించిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యం లోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ప్రధాన ఎజెండాగా పేదరికాన్ని పారద్రోలేలా మార్గదర్శకుల సహకారంతో పి-4ను అమలు చేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ అమలు చేస్తూ, మంచి ప్రభుత్వం అని పేరు తెచ్చుకున్న ప్రభుత్వం మాది అన్నారు. పెన్షన్ సొమ్ము పెంపు, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.13 వేలు, డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పరీక్షలు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, గుంతలు లేని రోడ్లు నిర్మించామ న్నారు. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తు ముందుకు వెళుతుందని బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు అంకయ్య చౌదరి, శ్రీ కాళహస్తి పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, కంఠ రమేష్, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షాకీర్ ఆలీ, వార్డ్ ఇంచార్జ పొలురు శ్రీ నివాసులు రెడ్డి, యూనిట్ ఇంచార్జ గాధిపాక గోపి, తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుబ్బయ్య, మాజీ పాలకమండలి సభ్యుడు గుర్రప్ప శెట్టి, తదితర కూటమి నేతలు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉచిత పశు వైద్య సేవలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కావలి పెన్ పవర్ (ఆర్ సి ఇంచార్జ్ ) జూలై 3 :** ప్రభుత్వ పథకాలపై జీవల పెంపకదారులు అవగాహన కలిగి ఉండాలని ఇటీవల కావలి సహాయ సంచాలకులుగా బాధ్యతలు చేపట్టిన సి.హెచ్ లక్ష్మి శైలజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ కే బి సి ఫామ్ నుండి సాధారణ బదిలీల్లో భాగంగా ఇటీవల కావలి పశుసంవర్ధక శాఖ ఏ.డి.గా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గొర్రెల్లో డి వార్మింగ్ ప్రోగ్రామని స్టేట్ ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు.

# జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుడిగాలి పర్యటన.



**చింతపల్లి పెన్ పవర్ జూలై3:-** చింతపల్లిమండలంలో చిన్న గడ్డ గ్రామంలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాబు నాయక్ సుడిగాలి పర్యటన చేశారు. చిన్న గడ్డ గ్రామంలోని పీఎం జన్మన్ గృహాల లబ్ధిదారులతో ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం జన్మన్ గృహాలను త్వరగా నిర్మించుకున్నట్లయితే దశలవారీగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. నిధుల విషయంలో అపోహ పడాల్సిన పనిలేదని నిధుల కొరత లేదన్నారు. చింతపల్లి మండలంలో 4307 ఇల్లు మంజూరయ్యాయని వీటిలో 1440 బేస్మెంట్ లెవెల్, 1141 రూపు లెవెల్, 117 స్లాబ్ లెవెల్ , 2005 క్యాంపులేషన్, 1504 పునాదులు వేయనివి ఉన్నారన్నారు. గృహాలను త్వరితగతిని కట్టుకుంటే జియో టాక్ చేసి బిల్లులు వెంటనే చెల్లించడం జరుగుతుందన్నారు. బేస్ మెంట్ కొరకు 70000 రూపాయలు, రూపు లెవెల్ కొరకు 90000 రూపాయలు, స్లాబ్ లెవెల్ కొరకు 40000 ప్రతి ఒక్కరి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే అదనంగా లక్ష రూపాయలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో ఎటువంటి అపోహాలు చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ కె. రమణబాబు, జీకే వీధి ఏఈ ఎస్ .సూరిబాబు, వర్క్ ఇన్స్పెక్టర్ ఎస్ రాజారావు, పి పడాల్, కూటమి నాయకులు పండు, అప్పారావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నార్త్ షిరిడి సాయి ఆలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం

పాల్గొన్న కనకమహాలక్ష్మి క్యాటరింగ్ అధినేత కె యస్ ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 3:**తూర్పు నియోజకవర్గం చిన్నగదిలి నార్త్ షిరిడి సాయి ఆలయంలో ప్రతిరోజు వందలాదిమంది నిత్య అన్నదానంలో పాల్గొంటున్నారు. ఈ నిత్యాన్నదానానికి దాతలు తమ సహాయ సహకారాలు అందజేస్తున్నారు ప్రతి లక్ష్మీవారం కనకమహాలక్ష్మి క్యాటరింగ్ అధినేత కె ఎస్ ప్రసాద్.భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేస్తున్నారు దానిలో భాగంగా లక్ష్మీవారం నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వానపల్లి అప్పారావు.ఆలయ అర్చకులు సాయి నగేష్,రాజు, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సుపరిపాలనలో తొలి అడుగు

ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కే సన్యాసమ్మ.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 03.**ప్రభుత్వ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి మండలంలో విస్తృతంగా నిర్వహిస్తున్నామని మండల టీడీపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా, అరకు నియోజకవర్గం ఇన్చార్జి ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సీవెరీ దొన్నుదొర ఆదేశాల మేరకు మండలంలో కించాయిపుట్టు పంచాయతీలోని16వ బూత్ లో ఇంటింకి తిరిగి "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇంటింటికి "సుపరిపాలనలో తొలి అడుగు" కరపత్రం ఇస్తూ కూటమి ప్రభుత్వ పథకాలను వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు నాయకం శంకర్రావు, మాజీ మండల అద్యక్షులు కిలోబలరాం, ప్రధాన కార్యదర్శి సమాల బాబుజీరావు, గ్రామస్తులు కే గోపాల్, ఎస్ ఈశ్వర్, ఎస్ శివ, నాగయ్య, మహిళలు పాల్గొన్నారు.

# బీచ్ లో బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలు





- సాగర తీరంలో డబుల్ డెక్కర్ బస్సుల పరిశీలన
- రుషికొండ బీచ్‌ను సందర్శించిన మంత్రి కందుల దుర్గేష్
- బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ పునరుద్ధరణ తర్వాత పరిశీలన
- బ్లూ ఫ్లాగ్ ప్రమాణాల స్థాయిని కొనసాగిస్తాం.
- బీచ్ సుందరీకరణకు మరిన్ని చర్యలు తీసుకుం టామని హామీ
- రుషికొండ బీచ్ లో పర్యాటక సందడి పెరగడా నికి అవసరమైన చర్యలపై చర్చ
- పర్యాటకులకు, నగరవాసులకు అనుభూతి భరితమైన, పర్యావరణహితమైన ప్రయాణాన్ని అందిస్తామని వెల్లడి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జూలై 03** :విశాఖపట్నం: పరిశుభ్రత, భద్రత, పర్యావరణ నిర్వహణ, ట్రాఫిక్ మేనేజ్ మెంట్, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, గ్రే వాటర్ నిర్వహణ, మౌలిక సదుపాయాలు తదితర అంశాలను జిల్లా యంత్రాంగం, శాఖల సమన్వయం, రాజకీ య నాయకత్వంతో ప్రణాళికాబద్ధంగా కొనసాగి స్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరా వు, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీ ఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి విశాఖప ట్నంలోని రుషికొండ బీచ్ లో మంత్రి కందుల దుర్గేష్ పర్యటించారు. రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్ లో సౌకర్యాలను నిశితంగా పరిశీలించారు. బీచ్ లో దుకాణాలు నడుపుతున్నవాళ్లు, లైఫ్ గార్డులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల కు తగిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. బీచ్ లో బ్లూ ఫ్లాగ్ ప్రమాణాల స్థాయిని కొనసాగించడమే కాకుండా బీచ్ సుందరీకరణకు మరిన్ని చర్యలు తీసుకుంటా మని వెల్లడించారు. అదే విధంగా బీచ్ లో పర్యాటక సందడి పెరగడానికి అవసరమైన చర్యలపై చర్చించామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. అనంతరం బీచ్ రోడ్డులో తిరగనున్న డబుల్ డెక్కర్ ఈవీ బస్సులను పరిశీలించారు. పర్యాటక ఆకర్షణగా నిలవబోతున్న హప్ ఆన్, హప్ ఆఫ్ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు త్వరలోనే విశాఖ నగరంలో సేవలందించను న్నాయని తెలిపారు. పర్యాటకులకు, నగరవా సులకు అనుభూతి భరితమైన, పర్యావరణహి తమైన ప్రయాణాన్ని అందిస్తాయన్నారు. డబు లు డెక్కర్ బస్సులు విశాఖ పర్యాటక రంగాన్ని కొత్త దిశలో తీసుకెళ్తుందని మంత్రి కందుల దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భం గా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశాఖ అనగానే సుందరమైన ప్రకృతి రమణీయత ప్రాం తాలు కళ్లముందు కదలాడుతాయని అన్నారు. బ్లూఫాగ్ బీచ్ సర్టిఫికేషన్ అంటే ఎన్నో పారా మీటర్స్ చూసి అందించే అంతర్జాతీయ స్థాయి గుర్తింపు అన్నారు. తద్వారా ప్రభుత్వానికి ఆదాయ వనరులు పెరిగి, స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్గుతాయన్నారు. బ్లూఫ్లాగ్ సర్టిఫికే ట్ ఉన్న బీచ్ లను విదేశీ పర్యాటకులు సైతం ఎక్కువగా సందర్శించే వీలుందన్నారు. ఈ క్రమంలో డెన్మార్క్ కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఈఈ) సంస్థ అందించిన బ్లూఫాగ్ సర్టిఫికేషన్ ను నిర్ణీత ప్రమాణాలు పాటించి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పర్యావరణహి త, ప్రమాదరహిత బీచ్ గా గా పేరున్న రుషికొం డ బీచ్ లో పరిశుభ్రత, సౌకర్యాలు అద్భుతంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నా రు. అందరికీ ఉపయోగపడేలా, అందంగా కని పించేలా, నిత్యం పరిశుభ్రతను పాటించేలా, సందర్శకులకు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం, ప్రజలు సమన్వయంతో పనిచే యాల్సిన అవసరాన్ని వెల్లడించారు. బీచ్ పరి శుభ్రతపై పర్యాటకులకు అవగాహన కల్పించా లన్నారు. కలకాలం బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ ఉండే విధంగా ఏ రకమైన చర్యలు తీసుకోవాలని చర్చించామన్నారు. తరుచూ సముద్రగాలులు వీస్తుండటం వల్ల బీచ్ లో కట్టడాలు కట్టేందుకు ఇబ్బంది ఉన్న మాట వాస్తవం అని మంత్రి దుర్గేష్ అన్నారు. మురుగునీరు ద్వారా వచ్చే చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన అవస రముందన్నారు.వీటన్నింటిపై దృష్టిసారించామ న్నారు. అనవసరమైన కట్టడాలను కూల్చేసి చూడ్డానికి అందంగా, పరిశుభ్రమైన బీచ్ గా కనిపించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ నిబంధనల వల్ల ఇటీవల బ్లూఫాగ్ బీచ్ సర్టిఫికేషన్ కు కొన్ని అవాంతరాలు వచ్చాయని గుర్తుచేశారు. దాన్ని అధిగమించి మళ్లీ బ్లూఫాగ్ సర్టిఫికేషన్ వచ్చేందుకు చర్యలు తీసుకున్నామ న్నారు. రూ.24 లక్షలతో సుందరంగా తీర్చిదిద్దేం దుకు పర్యాటక శాఖ తరపున ఖర్చు చేయడాని కి నిర్ణయించామన్నారు. ఈ నేపథ్యంలో బీచ్ కు వచ్చే సందర్శకులకు ఏయే సౌకర్యాలు కల్పిం చాలన్న అంశంపై దృష్టి సారించామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పిల్లలు ఆడుకునేందు కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పచ్చద నం పెంచాలని నిర్ణయించామన్నారు. సమగ్ర కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్తామన్నారు. టూరిజం శాఖ, జిల్లా యంత్రాం గం, మున్సిపాలిటీ, రాజకీయంగా ఇలా అంద రూ సమన్వయం చేసుకొని ఈ ప్రాంతాన్ని అద్భుత ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ ఒక్క బీచే కాకుండా రాష్ట్రంలో మరిన్ని బీచ్ లకు బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ వచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు.. 974 కి.మీల సముద్రతీరా న్ని పర్యాటకులు సందర్శించేలా చర్యలు ఉంటా యన్నారు.వాటర్ స్పోర్ట్స్, వెల్ నెస్ సెంటర్లు, ఎకో, అడ్వెంచర్ టూరిజంలకు ప్రాధాన్యతనిస్తు న్నామన్నారు.. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో సరైన రాజకీయ నాయకత్వం లేకపోవడంవల్ల పుదచ్చేరి ప్రభుత్వం ఆపేసిన కార్డేలియా సముద్ర విహార నౌకను తిరిగి ప్రారంభించామని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఈ అంశంపై గతం లో బెంగుళూరులో జరిగిన పర్యాటక సదస్సు లో తాను పాండిచ్చేరి మంత్రితో చర్చించి నౌకను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నానని తెలిపారు. అంతర్జాతీయ క్రూజ్ టర్మినల్ ను విశాఖ పోర్టు అథారిటీ వాళ్లు అద్భుతంగా నిర్మించారని తెలిపారు.. త్వరలో నే క్రూజ్ టూరిజం అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నానన్నారు. ప్రస్తుతం సెప్టెంబర్ వరకు నాలుగు పర్యాయాలు మాత్రమే నడపాలని నిర్ణయించామని, అనంతరం ఏడాదిలో 365 రోజులు నడిచేలా చర్యలు తీసుకుంటామన్నా రు. క్రూజ్ టూరిజం ద్వారా పర్యాటకులను మరింత ఆకర్షించాలని భావిస్తున్నామన్నారు. విశాఖకు వచ్చే పర్యాటకులు కేవలం సముద్రప్ర యాణం చేయడం మాత్రమే కాదు స్థానికంగా ఉన్న ప్రాంతాలను సందర్శించేలా టూరిజం సర్క్యూట్ లను ఏర్పాటు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

# జాలువారే రంగినిగూడ జలపాతాన్ని చూడతరమా..!

- తాజాగా వెలుగులోకి వచ్చిన జలపాతం
- ఎత్తైన కొండల మధ్య జాలువారుతున్న జలపాతం.
- ప్రభుత్వం స్పందించి జలపాతాన్ని అభివృద్ధి చేయాలి.







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 03.**చుట్టూ ఎత్తైన కొండలు.. కిందకు జాలువారుతున్న జలపాతం. కళ్ళను మైమరిపించే అద్భుత దృశ్యం.. తొలకరి జల్లులతో ఎటుచూసినా పచ్చదనమే. అందమైన ప్రకృతి సోయగాల మధ్య, అహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడిపే ప్రదేశం ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుంది. సుమారు వంద అడుగుల లోతుల్లో జాలువారుతున్న జలపాతాన్ని మీకు చూడలని ఉందా... అయితే అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలానికి రావాల్సిందే. మండలంలో అత్యంత మారుమూల బుంగాపుట్టు పంచాయతీ, రంగినిగూడ గ్రామంలో ఈ అద్భుత జలపాతం ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుంది. అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు చెరువులు పొంగిపొర్లుతున్నావేళ ఈ జాలువారుతున్న జలపాతం అందరిని ఆకట్టుకుంటుంది. నూతనంగా వెలుగులోకి వచ్చిన జలపాతాన్ని అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా మారిస్తే ప్రకృతి ప్రేమికులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించవచ్చు. ఈ జలపాతంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుకుందాం..

# యువ వైద్యులపై ప్రభుత్వం కక్ష సాధింపు

- వారికి పీఆర్ చేయకుండా దారుణ వేధింపు
- విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేయడం ఏమైనా నేరమా?
- ఎన్ఎంసీ పరీక్ష రాసి, ఇంటర్న్‌షిప్ చేసినా అనర్హులేనా
- దేశమంతా పీఆర్ ఇస్తున్నా, ఇక్కడ ఎందుకు ఇవ్వడం లేదు?
- ఎక్కడా లేని నిబంధనలు ఇక్కడెందుకు అమలు చేస్తున్నారు?
- శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసినా తప్పేనా?
- పోలీసులతో ఎందుకు అణిచివేయాలని చూస్తున్నారు?
- రాష్ట్రంలో యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగమా?
- ప్రభుత్వాన్ని నిలదీసిన వైయస్ఆర్‌సీపీ నేతలు
- యువ వైద్యుల డిమాండ్ వెంటనే పరిష్కరించాలి
- వారందరికీ తక్షణమే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ చేయాలి
- ప్రభుత్వం ఇకనైనా ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలి
- వైయస్ఆర్‌సీపీ నేతల డిమాండ్
- యువ వైద్యులపై పోలీసుల దాష్టికాన్ని ఖండిస్తున్నాం
- వైయస్ఆర్‌సీపీ నేతల సంయుక్త ప్రకటన

**తాడేపల్లి: పెన్ పవర్, జూలై 03** యువ వైద్యులపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు సరికాదని వైయస్ఆర్‌సీపీ నేతలు మండిపడ్డారు. వారికి పీఆర్ చేయకుండా దారుణ వేధించడం దుర్మార్గమన్నారు. విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేయడం ఏమైనా నేరమా? అని సంయుక్తంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వైయస్ఆర్‌సీపీ నేతలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సీదిరి అప్పలరాజు, డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు, డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి. డాక్టర్ సునిల్ ఏమన్నారంటే..:

యువ వైద్యులపై కూటమి ప్రభుత్వం కక్ష సాధిస్తోంది. వారికి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ (పీఆర్) చేయకుండా దారుణంగా వేధిస్తోంది. అసలు విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేయడమే నేరమన్నట్లు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) నిర్వహించే ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామ్ (ఎఫ్ఎంజీఈ)లో ఉత్తీర్ణులై కౌన్సెలింగ్ తర్వాత నిబంధనలకు అనుగుణంగా ఇంటర్న్‌షిప్ పూర్తి చేసినా వారు ఇంకా అనర్హులేనా? దేశమంతా పీఆర్ చేస్తున్నా, ఇక్కడ ఎందుకు చేయడం లేదు? ఎక్కడా లేని నిబంధనలు ఇక్కడెందుకు అమలు చేస్తున్నారు? తమకు న్యాయం చేయాలంటూ యువ వైద్యులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం కూడా తప్పేనా? వారిని అదేపనిగా పోలీసులతో ఎందుకు అణిచివేయాలని చూస్తున్నారు? అలా రాష్ట్రంలో యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం కొనసాగిస్తున్నారు. ఇది అత్యంత దారుణం.

అన్ని విధాలుగా అర్హత సాధించిన తమకు వెంటనే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ (పీఆర్) చేయాలని డిమాండ్ చేస్తూ, విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసిన యువ వైద్యులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోక పోవడం హేయం. పైగా వారిని అణిచివేయాలని చూడడం అత్యంత దారుణం. తమకు వెంటనే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ చేసి నెంబర్ ఇవ్వాలన్న యువ వైద్యుల డిమాండ్ సహేతుకం. ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్ నెరవేర్చాలి. ఇప్పటికే వారంతా కెరీర్ పరంగా ఏడాది నష్టపోయారు.

విజయవాడలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌ను కలిసేందుకు వచ్చిన యువ వైద్యులను పోలీసులు అడ్డుకోవడం ఏ మాత్రం సరి కాదు. వారికి సంఘీభావంగా వచ్చిన విద్యార్థి సంఘాల ప్రతినిధులపైనా పోలీసులు అమానుషంగా వ్యవహరించారు. వారందరినీ బలవంతంగా తరలించడంలో పోలీసులు దాష్టికంగా వ్యవహరించారు. దీంతో పలువురు విద్యార్థుల చొక్కాలు చినిగిపోగా, మహిళా యువ వైద్యురాళ్లను కూడా పోలీసులు విడిచిపెట్టకుండా బలవంతంగా వ్యాన్ లో ఎక్కించారు. ఆ తర్వాత వారందరినీ ఏఆర్ గ్రౌండ్స్‌కు తరలించారు. పోలీసుల చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.

వైద్యులు కావాలన్న సంకల్పంతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసిన యువ వైద్యులు, ఇక్కడ కావాల్సిన అన్ని అర్హత పత్రాలు పొందారు. నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వారికి పీఆర్ నెంబర్ ఇవ్వాలి. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఏవేవో సాకులు చెబుతూ, యువ వైద్యుల పీఆర్ చేయకుండా, వారిని వేధిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఏడాదికి మించి ఇంటర్న్‌షిప్ చేయిస్తోంది. ఆ తర్వాత కూడా వారికి పీఆర్ నెంబర్ ఇవ్వకపోవడంతో కెరీర్ పరంగా నష్టపోతున్న వారు, పీజీ మెడికల్ కోర్సులు కూడా చేయలేకపోతున్నారు.

కాబట్టి, ప్రభుత్వం వెంటనే యువ వైద్యుల డిమాండ్ పరిష్కరించాలి. ప్రభుత్వ నిర్వాకం వల్ల 700 కు పైగా యువ వైద్యులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అందుకే వారందరినీ తక్షణమే పీఆర్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యువ వైద్యుల న్యాయమైన డిమాండ్ సాధనలో వారికి మా పార్టీ అండగా నిలుస్తుంది.

# ప్రజాక్షేత్రంలో ప్రతిపక్ష విమర్శలకు బహిరంగ సమాధానం




● "రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం"

**గాజువాక, పెన్ పవర్, జులై 3:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా టిడిపి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ పరిశీలకుడు ఎం.వి.వి. చౌదరి, గాజువాక టిడిపి నేత పల్లా రమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్‌లు, పోలింగ్ బూత్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లకు టిడిపి యాప్ వినియోగం, సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అనంతరం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రూపొందించిన ప్రత్యేక కరపత్రాన్ని విడుదల చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్వశుద్ధి అనంతలక్ష్మి, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రతన్, 75వ వార్డు అధ్యక్షుడు నమ్మి అప్పారావు, 73వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ బలగ బాలు నాయుడు, 71వ వార్డు అధ్యక్షుడు సింగుర్ అనంత, 68వ వార్డు అధ్యక్షుడు గండికోట తాతారావు, 76వ వార్డు అధ్యక్షుడు బాసెట్టి అప్పారావు, 74వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ దువ్వి శ్రీనివాసు అప్పలరాజు, పోలవరపు జ్యోతి, వేపగంధం శ్రీప్రియ, పంచదార ఉగ్రం, వియ్యపు వెంకన్న, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో గెమ్మెలి వాసు మృతి

● గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి





**చింతపల్లి పెన్ పవర్ జూలై 3 :-**చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయితీ పాలమామిడి గ్రామానికి చెందిన గెమ్మెలి వాసు పాముకాటుతో మృతి చెందడంతో కుటుంబం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉందని, ప్రభుత్వం ఆ కుటుంబాన్నీ ఆదుకోవాలని గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి కోరారు. పాల మామిడి గ్రామంలో నివాసముంటున్న వాసు రాత్రి పడుకునే ముందు సెల్ ఫోన్ చార్జింగ్ పెట్టి నిద్రపోయాడన్నారు. ఆ సమయంలో కరెంటు పోవడంతో మొబైల్ తీసుకుని బాత్రూంకి వెళ్లే క్రమంలో చార్జింగ్ పెట్టిన మొబైల్ ను తీస్తూ ఉండగా సెల్ఫోన్ పక్కనే ఉన్న పాము కాటు వేసిందన్నారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన ద్విచక్ర వాహనంపై తాజంగి ఆసుపత్రికి తీసుకు వెళ్లారని, అక్కడ వైద్యం అందించినప్పటికీ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు అన్నారు. మృతిచెందిన గెమ్మెలి వాసు కు భార్య వలసి, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారిని కాబట్టి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని ఆయన కోరారు. పాల మామిడి గ్రామానికి సరైనటువంటి రోడ్డు సౌకర్యం లేక అంబులెన్స్ రాలేకపోయిందని లేదంటే వాసు బ్రతికేవాడని వాసు కుటుంబానికి ప్రభుత్వమే ఆదుకోవాలని కోరినారు

## డి ఆర్ డిపోను తనిఖీ చేసిన తహసిల్దార్ రామకృష్ణ.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 3:-**మండల కేంద్రంలోని డి.ఆర్. డిపో1 బుధవారం తహసిల్దార్ రామకృష్ణ తనిఖీ చేశారు. రేషన్ షాపులో ఉన్న రికార్డులను ఆయన పరిశీలించారు. వచ్చిన స్టాకు మరియు పంపిణీ చేసిన స్టాక్ ను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంపిణీ తప్పనిసరిగా పారదర్శకంగా జరగాలన్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారునికి రేషన్ అందజేయాలని అన్నారు. అదేవిధంగా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు తప్పనిసరిగా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచాలన్నారు. లబ్ధిదారులు ఏ సమయంలో వచ్చిన రేషన్ ఇవ్వడానికి సేల్స్ మెన్లు అందుబాటులో ఉండాలని కోరారు. అనంతరం స్థానిక ఎలిమెంటరీ పాఠశాలను సందర్శించి విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సేల్స్ విమెన్ రత్నం, ఉపాధ్యాయులు నరసింగరావు, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర నూతన అధ్యక్షుడు మాధవ్ కి ఘన స్వాగతం







గాజువాక బైక్ ర్యాలీ ప్రారంభించిన కేఎన్ఆర్ కృష్ణంరాజు

**గాజువాక :పెన్ పవర్ ,జూలై 03:**బిజెపి రాష్ట్ర రథసారదిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా విశాఖ వచ్చిన పివిఎన్ మాధవ్ కి విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన బాజపా శ్రేణులు.గాజువాక నాయకులు కరణంరెడ్డి నరసింగరావు కృష్ణంరాజు ఆధ్వర్యంలో లంకా మైదానం నుండి బైకు కారు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖకి చెందిన నాయకులు పివిఎన్ మాధవ్ కి రాష్ట్ర అధ్యక్ష పదవి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. బిసి నేతకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా కి కృతజ్ఞతలు తెలిపారు. బారీ గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ర్యాలీలో గూటూరు శంకరరావు ,బాటా శ్రీను ,సోంబాబు ,సిరసపల్లి నూకరాజు ,నాగేశ్వరరావు ,పేర్ల సత్యారావు ,అశోక్ ,రంగనాయకులు ,సురేష్ ,రమేష్ ,ముసలయ్య ,నాగరాజు ,అప్పలరాజు,కృష్ణారెడ్డి ,దాసు ,రమణ ,సూరిబాబు,సత్యనారాయణ ,రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

## పెరియాళ్వార్ తిరునక్షత్ర సందర్భంగా విశేష పూజలు





**సింహాచలం, పెన్ పవర్, జూలై 3 :** నమో నారసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్తానం అందు పెరియాళ్వార్ తిరునక్షత్ర సందర్భంగా శ్రీ గోవిందరాజస్వామిని ఆస్తానమండపంలో వాయించేపు చేసి, విశేష పూజ లు నిర్వహించారు. అనంతరం స్తానాచార్యులు వారు మరియు నాలాయిర దివ్య ప్రబంధ అధ్యాపకులు కలసి నాలాయిర దివ్య ప్రబంధాన్ని గానం చేశారు.

## తోమా (థామస్ )బలిదాన దినముగా భారతీయ క్రైస్తవ దినోత్సవం.

చింతపల్లిలోభారతీయ క్రైస్తవ దినోత్సవం శాంతియుత ర్యాలీ

**చింతపల్లి పెన్ పవర్ జూలై 3:-**చింతపల్లిలో గురువారం చింతపల్లి, జికె వీధి పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో షారోన్ బృందం యు సి డబ్ల్యూ ఏ వారి మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు హనుమాన్ కూడలి (టీ జంక్షన్) నుంచి పాత బస్టాండ్ మీదుగా సంత మార్కెట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు

క్రైస్తవ్యం మతం కాదని, మనసును మార్చి, శాంతిని బోధించే మార్గమని పాస్టర్స్ ఫెలోషిప్ మండల కార్యదర్శి కాలేబు అన్నారు. క్రీస్తు శకం 72లో జూలై మూడవ తేదీన చెన్నై లోని మైలాపూర్ ప్రాంతంలో హత్య గావించబడ్డ అపోస్తలుడు పరిశుద్ధ తోమా ఆత్మ బలిదాన దినముగా ప్రతిఏటా జూలై మూడున జరుపుకునే భారతీయ క్రైస్తవ దినోత్సవాన్ని నిర్వహించారు. పాత బస్టాండ్ కూడలి వద్ద క్రైస్తవ పెద్దలు మాట్లాడుతూ క్రీస్తు శకం 52 లో ఏసుక్రీస్తు యొక్క 12 మంది శిష్యులలో ఒకరైన అపోస్తలుడు పరిశుద్ధుడైన తోమా దక్షిణ భారతదేశపు కేరళ రాష్ట్రంలోని మలబారు తీరానికి చేరి భారత దేశానికి క్రీస్తు సువార్తను మొట్టమొదటిసారిగా తీసుకొని వచ్చి ఏడు సంఘములను స్థాపించి దేవుని పరిచర్యను ప్రారంభించినటువంటి మహనీయుడు అన్నారు. అపోస్తలుడు పరిశుద్ధ తోమా క్రీస్తు శకం 72లో జూలై మూడవ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలోని మైలాపూర్ ప్రాంతంలో హత్య గావించ బడ్డాడన్నారు. ఆయన ఆత్మ బలిదానాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా జూలై మూడున భారతీయ క్రైస్తవ దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గురువారం చింతపల్లిలో అన్ని సంఘాల క్రైస్తవులు కలిసి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. క్రైస్తవ్యం మతం కాదని, మనసును మార్చి, శాంతిని బోధించే సన్మార్గమని అన్నారు. ఏసుక్రీస్తు శిష్యుడైన తోమా ఆత్మ బలిదానాన్ని పురస్కరించుకుని క్రైస్తవ్యం వ్యాప్తి కోసం ఆయన చేసిన పరిచర్యను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పేందుకు క్రైస్తవ లోకం చేసే ప్రయత్నమే భారతీయ క్రైస్తవ దినోత్సవ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి ఒక్కరూ సన్మార్గం లో పయనించాలని, శాంతి, సేవ, ప్రేమ కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో వైద్యురాలు డాక్టర్ ప్రభావతి తో కలిసి రోగులకు రొట్టెలు, పళ్ళు పంచారు. పారిశుధ్య కార్మికులు, పేదలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దైవజనులు సీనియర్ పాస్టర్ వసుపరి సోమరాజు, పాస్టర్ ఈనాక్. పాస్టర్ జాన్, పాస్టర్ తిమోతి, పాస్టర్ జ్యోతి రాజ్, పాస్టర్ అప్పల రాజు. పాస్టర్ బెనర్జీ, పాస్టర్ జేమ్స్, పాస్టర్స్ ఫెలోషిప్ మరియు షారోన్ బృందం, యు సి డబ్ల్యు ఏ సభ్యులు, అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.




## , ప్రజాభీష్టం మేరకు కూటమి ప్రభుత్వం పరిపాలన





**గాజువాక :పెన్ పవర్, జూలై 03:** జీవీఎంసీ 66 వార్డులో కైలాష్ 195,196, బూతులో సుపరిపాలన తొలి అడుగు, కార్యక్రమం జరిగింది, ప్రజల నుంచి మంచి స్పందన, అభిప్రాయాలు, వచ్చిన సంక్షేమాల కోసం, వాళ్ల నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది, ఇలాగే కూటమి ప్రభుత్వం, పేద ప్రజల పక్షాన ఎప్పుడూ ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, గాజువాక శాసనసభ్యుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కి, వార్డు నాయకులకి కూటమి నాయకులకు అభినందనలు తెలియపరుస్తున్నారు

ఈ కార్యక్రమం నెలరోజులు కూడా ఇదే ఉత్సాహంతో జరుపుతామని వార్డు నాయకత్వం కూడా ముందుకు వస్తుంది ఇంత మంచి కార్యక్రమం,, లో పాల్గొన్న, మహమ్మద్ రఫీ, గోమాడ వాసు, రతన్ కాంత్,పెంటకోట పవన్,హాఫిజ్, లక్ష్మణరావు, రమణ, తారకేష్, బుజ్జి, ఆన్సర్ వల్లి, సాదు రావు, మహమ్మద్ ఇంతియాజ్ భాష, ఆర్ టి నాయుడు సాయిరాం, ముఖ్యంగా మహిళా నాయకులు, స్వర్ణ పూడి రంబయి, జయలత, సరోజినీ, ఆశ, లలిత, ముఖ్యంగా వినాయక హౌస్ ఓనర్ ఎల్ ఫెరిసియేషన్ సభ్యులు కూడా ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొన్నారు .

## చింతపల్లి డిగ్రీ కళాశాలలో ప్లాస్టిక్ వద్దు ...పర్యావరణమే ముద్దు




**చింతపల్లి పెన్ పవర్ జూలై 3:-**చింతపల్లి డిగ్రీ కళాశాలలో కళాశాల కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వి రమణ మాట్లాడుతూ ప్లాస్టిక్ అనేది అత్యంత ప్రమాదకరమని దానిని వాడడం వీలైనంతగా మానుకోవడానికి ప్రయత్నం చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించినప్పుడే పర్యావరణాన్ని పరిరక్షించుకోగలమని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించాలని అలాగే ప్లాస్టిక్ సంచులకు బదులుగా వస్త్ర సంచులను వాడాలని ప్లాస్టిక్ సీసాలకు బదులుగా స్టీల్ లేదా గాజు సీసాలను వాడడం ఎంతో శ్రేయస్కరమన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణం పై తీవ్ర ప్రభావం చూపుతాయని అది త్వరగా కుళ్ళిపోకపోవడం వల్ల అది భూమిని నీటి వనరులను కలుషితం చేస్తుందని అన్నారు. అలాగే జంతువులు ప్లాస్టిక్ ను తిని చనిపోవడం లేదా వాటి ఆవాసాలు నాశనం అవ్వడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకులు రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల అనేక రకాలైన వ్యర్థాలు పర్యావరణ ప్రభావాలు గురించి వివరించారు. ప్లాస్టిక్ ని వినియోగించడం వల్ల భూమి నీటి వన్యప్రాణుల నష్టము ఆరోగ్య సమస్యలు వాతావరణం మార్పులు వంటివి సంభవిస్తాయని ఆయన వివరించారు. ప్లాస్టిక్ వద్దు పర్యావరణమే ముద్దు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి భూమిని కాపాడండి , ప్లాస్టిక్ ను తగ్గించండి పర్యావరణ రక్షించండి అంటూ నినాదాలు విద్యార్థిని విద్యార్థులతో చెప్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు శ్రీమతి కే లీలా పావని కళాశాల అధ్యాపక సిబ్బంది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాలకు జోడిగుమ్మలో మట్టిఇల్లు నేలమట్టం

ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబం వేడుకోలు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 03.** మండలంలో అత్యంత మారుమూల రంగబాయలు పంచాయితీ, జోడిగుమ్మ గ్రామంలో కొర్ర పూయు అనువారి మట్టి ఇల్లు భారీ వర్షాలకు నేలమట్టం అయ్యాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడిన ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు బుధవారం రాత్రి గోడ కూలీ ధాన్యం, రాగులు, బట్టలు మొత్తం తడిచి ముద్దయిందని, ఎవరికి ఎటువంటి ప్రమాదం సంభవించలేదని వారు అన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి నిరుపేద కుటుంబానికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరుచున్నారు.

## ఎడిటర్ వ్యూ

## జగన్ నేతల పై ఆధారపడటం లేదా? అందుకే కొత్త స్ట్రాటజీకి దిగుతున్నారా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ వేగం పెంచారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తి కావడంతో ఇక జనంలోకి వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. అలాగే కొత్త నేతలకు కూడా అవకాశం కల్పించేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీ నుంచి వెళ్లిపోయిన వారిని ఇక పార్టీలోకి తిరిగి తీసుకోకుండా వారి స్థానంలో యువనేతలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. అందులో భాగంగానే నిన్న జరిగిన పార్టీ యువజన విభాగం నేతలతో జరిగిన సమావేశంలో మంచి నేతలను గుర్తించి పార్టీలోకి తీసుకు రావాలని అనడం కూడా అందులో భాగమేనని అంటున్నారు. కొన్ని నియోజకవర్గాలలో ఇప్పటి వరకూ ఇన్ ఛార్జులను నియమించకపోవడంతో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది.

**కొత్త తరం నేతలకు...**

వైసీపీ ఖచ్చితంగా ఈ సారి అధికారంలోకి వస్తుందని భావిస్తున్న జగన్ అందుకు అనుగుణంగా కార్యకర్తలకు పెద్దపీట వేయాలని నిర్ణయించారు. యువజన విభాగాన్ని పటిష్టం చేయడంతో పాటు పార్టీ అనుబంధ విభాగాలను కూడా మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. కేసులకు భయపడి వెనుకంజ వేయవద్దని పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుందని భరోసా ఇస్తూ ఇక ఎఫెన్స్ లో వెళ్లేందుకు జగన్ నిర్ణయించుకుంటున్నట్లు తెలిసింది. అందుకే యువకులతో పాటు విద్యార్థి విభాగాన్ని కూడా బలోపేతం చేయడంతో పాటు మహిళ విభాగాన్ని కూడా మరింతగా శక్తిమంతం చేసి అధికార పార్టీకి కంటి మీద కునుకు లేకుండా చేయాలన్న యోచనలో ఉన్నారు.

**అనుబంధ సంఘాలను...**

త్వరలోనే వైఎస్ జగన్ వైసీపీ విద్యార్థి విభాగం, మహిళ విభాగం నేతలతో కూడా సమావేశం అయ్యే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరొక వైపు జగన్ తాను స్వయంగా సమస్యలపై జిల్లాలను పర్యటిస్తూ పార్టీకి మరింత హైప్ తేవాలని ప్రయత్నిస్తున్నారు. ఏ చిన్న అవకాశం వచ్చినా ఏ వర్గాన్ని దూరం చేసుకోకుండా దగ్గరకు తీసుకునే యత్నంలోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. గుంటూరులో మిర్చిరైతులు, పొదిలిలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధరల కోసం వెళ్లి వారితో మాట్లాడిన జగన్ తాజాగా ఈనెల 9న చిత్తూరు జిల్లా మామిడి రైతులతో కూడా సమావేశం కానున్నారు. ఇలా జిల్లా పర్యటనలతో పాటు మరొకవైపు పార్టీ అనుబంధ విభాగాలపై కూడా ఫోకస్ పెట్టారు.

**సోషల్ మీడియా వింగ్ ను...**

వైసీపీ సోషల్ మీడియా వింగ్ ను కూడా బలోపేతం చేసే దిశగా జగన్ ప్రయత్నాలు ప్రారంభించారు. సోషల్ మీడియా వారియర్స్ పై అక్రమ కేసులు పెడుతున్నారని, అయినా బెదరకుండా పనిచేసిన వారికి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతూ వస్తున్నారు. వైసీపీకి సోషల్ మీడియా బలం ఎక్కువ అన్న నేపథ్యంలో ఇటీవల అక్రమ కేసులతో కొంత వెనకబడి ఉండటాన్ని గమనించిన జగన్ ఆ దిశగా వారికి ధైర్యాన్ని కల్పించి, కేసులు వస్తే తాము అండగా ఉంటామని చెబుతున్నారు. మొత్తం మీద పార్టీ నేతలపై జగన్ ఆధారపడకుండా ఇక అనుబంధ విభాగాలను బలోపేతం చేసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు కనపడుతుంది.

# చికాగోలో కాల్పుల కలకలం.. నలుగురి మృతి, 14 మందికి గాయాలు

అమెరికాలో మరోసారి కాల్పుల ఘటన చోటు చేసుకుంది. చికాగో నగరంలోని రివర్ నార్త్ ప్రాంతంలో బుధవారం రాత్రి జరిగిన డ్రైవ్-బై షూటింగ్‌లో నలుగురు మరణించగా, మరో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. క్షతగాత్రుల్లో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు గురువారం వెల్లడించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రివర్ నార్త్ ఏరియాలోని ఒక రెస్టారెంట్ వెలుపల కొందరు గుంపుగా నిలబడి ఉన్నారు. మీడియా కథనాల ప్రకారం, అంతకుముందే ఆ రెస్టారెంట్‌లో ఓ ర్యాపర్ తన ఆల్బమ్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం ముగిసిన తర్వాత బయట ఉన్న వారి వద్దకు వేగంగా ఓ కారు వచ్చింది. అందులో ఉన్న గుర్తు తెలియని వ్యక్తులు ఒక్కసారిగా గుంపుపై కాల్పులకు తెగబడి, వెంటనే అక్కడి నుంచి పరారయ్యారు.ఈ కాల్పుల ఘటనలో గాయపడిన పలువురికి తమ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని నార్త్‌వెస్టర్న్ మెడిసిన్ ప్రతినిధి క్రిస్ కింగ్ తెలిపారు. అయితే, బాధితుల సంఖ్య, వారి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

# భారత్‌లో 2,500 పార్టీలు ఉన్నాయి... ప్రధాని మోదీ చెప్పగానే ఆశ్చర్యపోయిన ఘనా ఎంపీలు

“భారతదేశంలో సుమారు 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయి” అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటన విన్న ఘనా పార్లమెంట్ సభ్యులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. వారి స్పందనను గమనించిన ప్రధాని మోదీ చిరునవ్వులు చిందించారు. ఆఫ్రికా దేశమైన ఘనాలో పర్యటిస్తున్న ఆయన, గురువారం ఆ దేశ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత ప్రజాస్వామ్య వైవిధ్యం, దాని స్ఫూర్తి గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.దేశంలోని వివిధ రాష్ట్రాలను భిన్నమైన పార్టీలు పాలిస్తున్నాయని, 22 అధికారిక భాషలతో పాటు వేల సంఖ్యలో ఇతర భాషలు ఉన్నాయని మోదీ తెలిపారు. ఈ భిన్నత్వమే భారతీయుల విశాల హృదయానికి కారణమని, అందుకే ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులు అందరితో సులభంగా కలిసిపోతారని వివరించారు.

ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీకి అరుదైన గౌరవం దక్కింది. ఘనా దేశ అత్యున్నత పురస్కారమైన ‘ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా’ అవార్డుతో ఆ దేశ ప్రభుత్వం ఆయనను సత్కరించింది. రాజధాని ఆక్రాలో జరిగిన కార్యక్రమంలో

ఘనా అధ్యక్షుడు జాన్ డ్రమానీ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ అవార్డును 140 కోట్ల మంది భారతీయులకు అంకితమిస్తున్నట్లు ప్రధానమంత్రి ప్రకటించారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మోదీ పునరుద్ఘాటించారు. ఆఫ్రికా అభివృద్ధి ప్రయాణంలో భారత్ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. జీ20 కూటమిలో ఆఫ్రికా యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత మూడు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే మొదటిసారి.

# “నేను తప్పు చేయలేదు”.. సిట్ కస్టడీకి వెళ్తూ జైలు వద్ద చెవిరెడ్డి కేకలు

లిక్కర్ కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని మూడో రోజు విచారణ నిమిత్తం సిట్ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. అయితే, జైలు నుంచి ఆయన్ను విచారణకు తరలిస్తున్న సమయంలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. “నేను ఏ తప్పు చేయలేదు, నాపై తప్పుడు కేసులు పెట్టారు” అంటూ చెవిరెడ్డి గట్టిగా కేకలు వేయడం అక్కడ కలకలం సృష్టించింది.

వివరాల్లోకి వెళితే, లిక్కర్ కేసుకు సంబంధించి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు వెంకటేష్ నాయుడిని కూడా సిట్ అధికారులు గురువారం కస్టడీకి తీసుకుని ప్రశ్నించనున్నారు. ఈ క్రమంలో వారిని జైలు నుంచి బయటకు తీసుకువస్తుండగా, చెవిరెడ్డి ఒక్కసారిగా తాను నిర్దోషినంటూ నినాదాలు చేశారు. తనను ఈ కేసులో అన్యాయంగా ఇరికించారని ఆయన ఆరోపించారు.

ఇదిలా ఉండగా,

గడిచిన రెండు రోజుల విచారణలో చెవిరెడ్డి నుంచి సిట్ అధికారులకు ఆశించిన స్థాయిలో సహకారం అందలేదని తెలుస్తోంది. అధికారులు అడిగిన ప్రశ్నలకు ఆయన దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మూడో రోజు విచారణ కీలకంగా మారింది. కేసులో కీలక సమాచారం రాబట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# ఏడాది పాలనపై ఉత్సాహంగా జనంలోకి.. ‘తొలి అడుగు’తో ముందుకెళుతున్న కూటమి

- మొదటి పేజి తరువాయి

ప్రతి ఇంటి తలుపు తట్టి ప్రజలతో మమేకమవుతున్నారు.

ఈ కార్యక్రమం ద్వారా, గత ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ముఖ్యంగా, పాఠశాలలు తెరిచే సమయానికి విద్యార్థుల తల్లులకు అండగా నిలిచే ‘తల్లికి వందనం’ పథకం కింద ఏటా రూ.15,000 ఆర్థిక సాయం, లబ్ధిదారులకు సకాలంలో పింఛన్ల పంపిణీ, అర్హులైన మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తున్నారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రభుత్వ విజయాలను వివరిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా, నేతలు కేవలం పథకాలను వివరించడమే కాకుండా, ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరిస్తున్నారు. పలుచోట్ల వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. ఉదాహరణకు, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తాడేపల్లిలో స్వయంగా పర్యటించి, స్థానికుల నుంచి మౌలిక వసతులపై వచ్చిన వినతులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలనను ప్రజలకు అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే యజమానులని, వారికి పాలనలో భాగస్వామ్యం కల్పించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని వారు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పనితీరుపై ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించడంతో పాటు, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు వాస్తవాలతో సమాధానం చెప్పాలని ఎన్డీయే కూటమి భావిస్తోంది.

# ఆకస్మిక మరణాలకు టీకాలకు సంబంధం లేదు

- మొదటి పేజి తరువాయి

రెండు వేర్వేరు అధ్యయనాలు కూడా ఇదే విషయాన్ని ధృవీకరించాయని నిపుణులు గుర్తు చేశారు.

కర్ణాటకలోని హసన్ జిల్లాలో నెల రోజుల వ్యవధిలో సుమారు 20 మంది గుండె సంబంధిత సమస్యలతో మరణించడంతో, ఆ మరణాలకు కొవిడ్ టీకాలే కారణం కావొచ్చంటూ అనుమానాలున్నాయని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ టీకా తయారీ సంస్థ సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, ఎయిమ్స్ వైద్యులు, కేంద్ర ఆరోగ్య శాఖ దీనిపై స్పష్టతనిచ్చాయి.ఈ అంశంపై ఢిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రణ్‌దీప్ గులేరియా మాట్లాడుతూ, “యువతలో ఆకస్మిక మరణాలపై ఇప్పటికే లోతైన అధ్యయనాలు జరిగాయి. వ్యాక్సిన్లకు, గుండెపోటు మరణాలకు సంబంధం ఉన్నట్లు ఏ పరిశోధనలోనూ వెల్లడి కాలేదు. అన్ని ఔషధాల మాదిరిగానే వీటికి కొన్ని స్వల్ప దుష్ప్రభావాలు ఉండొచ్చు కానీ, ప్రాణాంతకం కాదు” అని వివరించారు.

ఎయిమ్స్ కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. “ఐసీఎంఆర్, ఎయిమ్స్ అధ్యయనాల ప్రకారం కొవిడ్ టీకాలు తీసుకున్న వారికి ఆకస్మిక గుండెపోటు ముప్పు తక్కువగా ఉన్నట్లు తేలింది. వ్యాక్సిన్ వల్ల ప్రయోజనమే తప్ప హాని లేదని స్పష్టంగా రుజువైంది” అని ఆయన తెలిపారు.యువతలో సంభవిస్తున్న ఆకస్మిక మరణాలకు వారి జీవనశైలి, ముందస్తు ఆరోగ్య సమస్యలే ప్రధాన కారణమని, వ్యాక్సిన్‌లు కాదని కేంద్ర వైద్య-ఆరోగ్య శాఖ కూడా తేల్చి చెప్పింది. దేశీయంగా తయారైన టీకాలు సురక్షితమైనవని, వాటి పనితీరు సమర్థంగా ఉందని ఐసీఎంఆర్, జాతీయ రోగ నియంత్రణ కేంద్రం అధ్యయనాలు వెల్లడించాయని పేర్కొంది.

# పోలవరం వద్ద గోదావరి ఉగ్రరూపం... నీట మునిగిన ఆలయ మార్గం

- మొదటి పేజి తరువాయి

ఎత్తి, స్పిల్‌వే ఛానెల్ ద్వారా 1,13,436 క్యూసెక్కుల మిగులు జలాలను తిరిగి గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ఈ వరద ప్రవాహం కారణంగా, మహానందీశ్వర స్వామి ఆలయానికి రాకపోకల కోసం నిర్మించిన రహదారి పూర్తిగా నీట మునిగింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.అదేవిధంగా, పోలవరం, గూటాల గ్రామాల మధ్య ఉన్న ఇసుక తిన్నెలు కూడా క్రమంగా వరద నీటిలో మునిగిపోతున్నాయి. గోదావరికి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

## కుప్పంకు ఎయిర్ పోర్టు రానుంది.. నియోజకవర్గంలో అన్నీ ఏసీ బస్సులే తిప్పుతాం

- మొదటి పేజి తరువాయి

పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. హంద్రీ-నీవా జలాలతో కుప్పంలో కరవు అనే మాటే లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా పార్టీ నేతలకు చంద్రబాబు గట్టి హెచ్చరిక జారీ చేశారు. ప్రజలకు మేలు చేసే వారే తనకు దగ్గరగా ఉంటారని, ఎవరైనా ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుంటే వారిని నిర్మొహమాటంగా పక్కన పెడతానని స్పష్టం చేశారు. ఈ ఫార్ములా కేవలం కుప్పానికే కాదని, రాష్ట్రవ్యాప్తంగా వర్తిస్తుందని తేల్చిచెప్పారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం పూర్తి చేయాలని, పార్టీ పట్ల సానుకూల దృక్పథాన్ని పెంచాలని కార్యకర్తలకు ఆయన లక్ష్యం నిర్దేశించారు.

## అరెస్ట్ ఎప్పుడు చేస్తారు? ఎదురుచూస్తున్నా... ప్రభుత్వానికి పేర్ని నాని సవాల్

తన అరెస్ట్ గురించి కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో స్పందించారు. తనపై ఇప్పటివరకు ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని, అలాంటప్పుడు అరెస్ట్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. దమ్ముంటే తనను అరెస్ట్ చేయాలంటూ ప్రభుత్వానికి ఆయన బహిరంగంగా సవాల్ విసిరారు.గురువారం మచిలీపట్నంలో పార్టీ కార్యకర్తలతో సమావేశమైన అనంతరం పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. “గత నెల రోజులుగా నన్ను అరెస్ట్ చేస్తారని కొన్ని మీడియా సంస్థలు ప్రచారం చేస్తున్నాయి. నేను పారిపోతాననే ఉద్దేశంతో ఇలాంటి వార్తలు సృష్టిస్తున్నారు. కానీ నేను ఎక్కడికీ వెళ్లను, ఇక్కడే ఉంటాను” అని ఆయన తేల్చిచెప్పారు. ఇది కేవలం పచ్చ మీడియా చేస్తున్న విష ప్రచారమని, వారి సునకానందం కోసమే ఇలాంటి రాతలు రాస్తున్నారని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన నేపథ్యంలో, ప్రజల దృష్టిని మరల్చేందుకే (డైవర్షన్ పాలిటిక్స్) తన అరెస్ట్ అంశాన్ని తెరపైకి తెచ్చారని పేర్ని నాని ఆరోపించారు. స్థానిక మంత్రి కొల్లు రవీంద్రపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. “బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ పనులు జరుగుతుంటే రాని ఆనందం, నన్ను అరెస్ట్ చేస్తే మంత్రి కొల్లు రవీంద్ర కళ్లలో కనిపిస్తుందట. ఇంతకంటే శాడిజం ఉంటుందా?” అని నాని ప్రశ్నించారు.ఒకవేళ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేసినా, తాను చట్టపరంగా, న్యాయపరంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ధీమా వ్యక్తం చేశారు. న్యాయస్థానాల్లో పోరాడి, బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ వైఎస్ జగన్ జెండాను మోస్తానని అన్నారు. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో తనపై వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, బందరులో ఇచ్చిన ప్రతి పట్టా రికార్డులు ప్రభుత్వ వెబ్‌పోర్టల్‌తో పాటు అన్ని సంబంధిత కార్యాలయాల్లో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

## కరేడు భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

నెల్లూరు జిల్లా కరేడులో ఇండోసోల్ కంపెనీ సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పచ్చని పొలాలను నాశనం చేసి పరిశ్రమలు పెట్టాలనుకోవడం దారుణమని, కరేడు రైతుల భూముల జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ కంపెనీకి అనుమతులు ఇస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా ఊరినే ఖాళీ చేయించేలా భూములు కేటాయించాలని చూడటం అన్యాయమని పేర్కొన్నారు. ఈ మేరకు కరేడు రైతులు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

“కరేడు రైతులది బతుకు పోరాటం. ఊరిని చంపి పరిశ్రమ పెడతాం అంటే చూస్తూ ఊరుకునేది లేదు. కరేడు భూముల జోలికొస్తే రైతుల పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం. పచ్చటి పొలాల్లో ప్రజా అభిప్రాయం సేకరించకుండా భూ సేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం. ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనం. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండోసోల్ సోలార్ కంపెనీకి 8,458 ఎకరాలు దారాదత్తం చేస్తామనడం ద్రోహం. గత వైసీపీ ప్రభుత్వం షిరిడీ సాయి అనుబంధ కంపెనీకి అనుమతులు ఇస్తే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం భూ సేకరణకు కనీసం గ్రామ సభలు పెట్టలేదు. మూడు పంటలు పండే పచ్చటి పొలాల్లో పరిశ్రమ వద్దంటున్న రైతుల గోడు వినలేదు. ఇండోసోల్ కంపెనీకి అదనంగా భూములు కేటాయించి, ఊరినే ఖాళీ చేయించాలని చూస్తున్నారు. శాంతియుత ఉద్యమం చేసే కరేడు గ్రామ ప్రజలను నిర్బంధించడాన్ని, అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.

కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. వెంటనే భూసేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేయండి. సోలార్ ప్లాంట్ ఏర్పాటుపై కరేడు గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తీసుకోండి. గ్రామ సభలు నిర్వహించండి. రైతుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించండి. పరిశ్రమల ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు... అలా అని రైతుల శవాల మీద అక్రమంగా భూసేకరణ చేయాలని చూస్తే మాత్రం సహించేది లేదు” అంటూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## భారత్ దెబ్బకు చైనాపై నమ్మకం పోయిందా? అగ్రరాజ్యం బాట పట్టిన పాక్

- మొదటి పేజి తరువాయి

గానీ పాకిస్థాన్ గగనతల రక్షణ వ్యవస్థలు పూర్తిగా విఫలమయ్యాయి. చైనా నుంచి సేకరించిన హెచ్‌క్యూ-9, ఎల్‌వై-80 వంటి వ్యవస్థలు భారత క్షిపణుల ముందు తేలిపోయాయి. ఈ పరిణామంతో, ఇప్పటివరకు డ్రాగన్ దేశపు ఆయుధాలపైనే ప్రధానంగా ఆధారపడిన పాకిస్థాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చైనా అందించిన సైనిక పరిజ్ఞానం విశ్వసనీయతపై నీలినీడలు కమ్ముకున్నాయి.

ఈ నేపథ్యంలోనే పాక్ ఎయిర్‌ఫోర్స్ చీఫ్ తన పర్యటనలో భాగంగా అమెరికా సైనిక ఉన్నతాధికారులతో సమావేశమవుతున్నారు. చైనా ఆయుధాలపై నమ్మకం కోల్పోయిన పాకిస్థాన్, ఇప్పుడు తన వైమానిక దళాన్ని అమెరికా ఆయుధాలతో ఆధునీకరించాలని చూస్తోంది.

ముఖ్యంగా ఎఫ్-16 యుద్ధ విమానాలు, అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలు, గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే ఎయిమ్-7 స్పారో వంటి క్షిపణులను కొనుగోలు చేయాలని పాక్ భావిస్తున్నట్టు సమాచారం. గత దశాబ్ద కాలంగా చైనాతో పాకిస్థాన్ పెంచుకున్న స్నేహం పట్ల అసంతృప్తితో ఉన్న అమెరికాతో సంబంధాలను చక్కదిద్దుకొని, రక్షణ కొనుగోళ్లు పెంచుకోవడమే ఈ పర్యటనల ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

# ఆసియా కప్‌లో పాకిస్థాన్ ఆడతానంటే అడ్డుకోము: భారత క్రీడా మంత్రిత్వ శాఖ



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్ వేదికగా హాకీ ఆసియా కప్ ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 7 వరకు బీహార్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లలో పాకిస్తాన్ ఒకటి. భారత్, పాకిస్థాన్ సరిహద్దు ఉద్రిక్తల నేపథ్యంలో నిన్నటివరకు పాకిస్థాన్ ఈ టోర్నీలో ఆడదేమో అనే అనుమానాలు నెలకొన్నాయి. అయితే పాకిస్థాన్ జట్టును ఆసియా కప్ లో ఆడకుండా తాము అడ్డుకోమని భారత క్రీడా మంత్రిత్వ శాఖ చెప్పుకొచ్చింది."వరల్డ్ కప్, ఆసియా కప్ లాంటి పెద్ద టోర్నీల్లో పాకిస్థాన్ పాల్గొనేందుకు అవకాశం ఉంటుంది. పాక్ ఆడతామంటే మేము వ్యతిరేకించం. వారు ఆడకుండా వారిని అడ్డుకోము. ఇది ద్వాపక్షిక సిరీస్ కాదు. అంతర్జాతీయ క్రీడలు పోటీ నుండి మనం వెనక్కి తగ్గకూడదని డిమాండ్ చేస్తున్నాయి. రష్యా మరియు ఉక్రెయిన్ యుద్ధంలో ఉన్నాయి. కానీ అవి బహుళ జాతీయ ఈవెంట్లలో ఆడుతూ కనిపిస్తాయి" అని క్రీడా మంత్రిత్వ శాఖ వర్గాలు గురువారం (జూలై 3) తెలిపాయి. పాకిస్తాన్ హాకీ జట్టు చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ కు 2023లో ఇండియాకు వచ్చింది. ఆసియా కప్ విషయానికొస్తే.. ఇండియా, పాకిస్తాన్‌తో సహా మొత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. ఆతిథ్య దేశంగా ఇండియా ఈ టోర్నమెంట్‌కు అర్హత సాధించింది. మిగిలిన ఐదు జట్లు - చైనా, జపాన్, మలేషియా, పాకిస్తాన్, దక్షిణ కొరియా ఈ మెగా టోర్నీలో పాల్గొననున్నాయి. ఈ సంవత్సరం ఏప్రిల్‌లో జరిగిన %నాంఖీ% కప్ ఫైనల్‌కు చేరుకున్న ఒమన్, చైనీస్ తైపీ ఈ టోర్నమెంట్‌కు అర్హత సాధించాయి. ఈ టోర్నమెంట్ విజేత వచ్చే ఏడాది జరగనున్న మెన్స్ హాకీ ప్రపంచ కప్‌కు అర్హత సాధిస్తుంది. దీంతో ఈ టోర్నీని అన్ని జట్లు సీరియస్ గా భావిస్తున్నాయి. 2022లో జరిగిన ఆసియా కప్‌లో దక్షిణ కొరియా ఐదవసారి రికార్డు స్థాయిలో గెలిచింది. మలేషియా రన్నరప్‌గా నిలవగా, జపాన్‌ను ఓడించి భారత్ మూడవ స్థానంలో నిలిచింది. ఆసియా కప్ చరిత్రలో ఇండియా మూడుసార్లు ఆసియా కప్‌ను గెలుచుకుంది. 2017లో చివరిసారిగా మలేషియాను ఓడించి ఆసియా కప్ గెలుచుకుంది.

# కెప్టెన్ ఒంటరి పోరాటం: గిల్ భారీ సెంచరీ.. 400 పరుగులు దాటిన టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎడ్జ్ బాస్టన్ లో ఇంగ్లాండ్ తో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తుంది. తొలి రోజు గిల్, జడేజా భాగస్వామ్యంతో కోలుకున్న టీమిండియా.. రెండో రోజు వీరి పట్టుదలతో 400 పరుగుల మార్క్ దాటింది. రెండో రోజు లంచ్ సమయానికి 6 వికెట్ల నష్టానికి 419 పరుగులు చేసింది. క్రీజ్ లో గిల్ (168), వాషింగ్ టన్ సుందర్ (1) ఉన్నారు. రెండో సెషన్ లో సుందర్ తో కలిసి గిల్ ఎంతవరకు భారత జట్టును ముందుకు తీసుకెళ్తాడో ఆసక్తికరంగా మారింది. 5 వికెట్ల నష్టానికి 310 పరుగులతో రెండో రోజు ఆట ప్రారంభించిన టీమిండియా తొలి సెషన్ లో జాగ్రత్తగా ఆడింది. గిల్, జడేజా ఎలాంటి అనవసర షాట్స్ జోలికి పోకుండా వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు కొట్టి స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో జడేజా తన హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నాడు. మరోవైపు తొలి రోజు సెంచరీ హీరో గిల్ 150 పరుగులను పూర్తి చేసుకున్నాడు. వీరిద్దరూ పట్టుదలగా.. ఓపిగ్గా బ్యాటింగ్ చేయడంతో భారత్ తొలి సెషన్ లో ఆధిపత్యం చూపించింది. ఆరో వికెట్ కు 203 పరుగుల భారీ భాగస్వామ్యం తర్వాత ఎట్టకేలకు ఇంగ్లాండ్ కు వీరి జోడీని విడగొట్టింది. జోష్ టంగ్ బౌలింగ్ లో జడేజా వికెట్ కీపర్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. 89 పరుగులు చేసిన జడేజా తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. ఆ తర్వాత సుందర్ తో కలిసి గిల్ మరో వికెట్ పడకుండా సెషన్ ముగించాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో వోక్స్ రెండు వికెట్లు పడగొట్టాడు. కార్స్, టంగ్, స్టోక్స్, బషీర్ తలో వికెట్ పడగొట్టారు. తొలి రోజు ఆటలో భాగంగా జైశ్వాల్ 87 పరుగులు చేసి రాణించాడు.

# ఇంగ్లాండ్ బౌలర్ చీప్ ట్రిక్స్.. గిల్ ఏకాగ్రతను దెబ్బ కొట్టేందుకు స్కెచ్



**హైదరాబాద్ పెన్ పవర్:** బర్మింగ్‌హామ్ వేదికగా ఇంగ్లాండ్ తో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తుంది. తొలి రోజు తడబడిన టీమిండియా గిల్, జడేజా భాగస్వామ్యంతో తొలి రోజు ఇంగ్లాండ్ పై టీమిండియా ఆధిపత్యం చూపించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (216 బాల్స్‌లో 12 ఫోర్లతో 114 బ్యాటింగ్) సెంచరీకి తోడు యశస్వి జైస్వాల్ (87) మెరుగ్గా ఆడటంతో.. తొలి ఇన్నింగ్స్‌లో ఇండియా 85 ఓవర్లలో 310/5 స్కోరు చేసింది. మొదటి రోజు ఆటలో భాగంగా గిల్ సెంచరీ హైలెట్ గా నిలిచింది. కెప్టెన్ ఇన్నింగ్స్ తో బాధ్యతగా ఆడుతూ జట్టును ముందుకు తీసుకెళ్లాడు. ఎన్ని విధాలుగా ప్రయత్నించినా గిల్ ను ఔట్ చేయడం ఇంగ్లాండ్ వలన కాలేదు. అయితే తొలి రోజు ఆటలో భాగంగా గిల్ ను ఔట్ చేసేందుకు ఇంగ్లాండ్ బౌలర్ కార్స్ చేసిన చీప్ ట్రిక్స్ చర్చనీయాంశంగా మారుతుంది. లంచ్ తర్వాత కార్స్ బౌలింగ్ యాక్షన్ మొదలుపెట్టి బాల్ రిలీజ్ చేసే ముందు ఎడమ చేతిని దూరంగా చాచి చూపించాడు. దీంతో ఏకాగ్రత కోల్పోయిన గిల్.. బంతిని ఆడకుండానే తప్పుకున్నాడు. అంపైర్ తో మాట్లాడుతూ కార్స్ చేసిన పనిని వివరించాడు. అంపైర్లు కూడా కార్స్ కు వార్నింగ్ ఇవ్వడం కూడా జరిగింది. ఆ తర్వాత కార్స్ వేసిన ఇన్స్ స్వింగ్ బంతిని గిల్ ఆడడంలో విఫలమయ్యాడు. అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో ఇంగ్లాండ్ రివ్యూ తీసుకుంది. రివ్యూలో బ్యాట్ ఇన్ సైడ్ ఎడ్జ్ తగలడంతో బతికిపోయాడు. ఈ ఇంగ్లీష్ పేసర్ చేసిన పనికి సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఒకవేళ విచారణ జరిపి కార్స్ ఉద్దేశ్యపూర్వకంగా ఈ చర్యకు పాల్పడినట్లైతే అతనికి ఫైన్ విధించే అవకాశం ఉంది. ఈ మ్యాచ్ లో కార్స్ కరుణ్ నాయర్ వికెట్ తీసుకున్నాడు. మరోవైపు గిల్ (114లి) సెంచరీతో తొలి రోజు అజేయంగా నిలిచాడు.

# 'సలార్ 2' అనుమానాలు... సమాధానాలు!

ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన 'సలార్' సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సలార్ వచ్చిన వెంటనే సలార్ 2 సైతం వస్తుందని మేకర్స్ స్వయంగా చెప్పారు. కానీ రెండేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు సలార్ 2 విషయమై దర్శకుడు ప్రశాంత్ నీల్ నోరు మెదపడం లేదు. సలార్ 2 సినిమాలో అసలైన కంటెంట్ ఉంటుందని, సినిమా కథ మొత్తం అందులోనే ఉంటుందని మేకర్స్ చెబుతూ వచ్చారు. మొదటి పార్ట్ చూసిన ప్రతి ఒక్కరూ సినిమాలో మిగిలి పోయిన ప్రశ్నలకు రెండో పార్ట్‌లో సమాధానాలు ఉంటాయని ఎదురు చూస్తున్నారు. కానీ ప్రశాంత్ నీల్ మాత్రం సలార్ 2 సినిమాను ఎప్పుడు తీసుకు వచ్చేది చెప్పడం లేదు. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ 'డ్రాగన్' సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఎన్టీఆర్ హీరోగా రూపొందుతున్న డ్రాగన్ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. డ్రాగన్ సినిమా షూటింగ్ ఇప్పటికే సగానికి పైగా పూర్తి చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఈ సినిమాపై చాలా అంచనాలు పెట్టుకుని ఎదురు చూస్తున్నారు, డ్రాగన్ సినిమా షూటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. డ్రాగన్ సినిమా తర్వాత సలార్ 2 వస్తుందని అంతా



భావిస్తున్నారు. ఇటీవల ప్రశాంత్ నీల్ కొత్త ప్రాజెక్ట్‌కు కమిట్ అయ్యాడు. అల్లు అర్జున్‌తో ఒక సినిమాను ప్రశాంత్ నీల్ చేయబోతున్నాడు.

ప్రస్తుతం అట్లీతో అల్లు అర్జున్ చేస్తున్న సినిమా పూర్తి అయిన తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటించే అవకాశాలు ఉన్నాయి. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న డ్రాగన్ సినిమా విడుదల తర్వాత సలార్ 2 విడుదల ఉంటుందని ఎదురు చూస్తున్న వారికి అల్లు అర్జున్‌తో ప్రశాంత్ నీల్ మూవీ అంటూ వస్తున్న వార్తలు కలవరానికి గురి చేస్తున్నాయి. సలార్ 2 సినిమా ఉండదేమో అని కూడా కొందరు కామెంట్స్ చేస్తున్నారు. కానీ సలార్ 2 గురించి చాలా మందికి తెలియని విషయం ఏంటంటే ఇప్పటికే ఆ సినిమా షూటింగ్ 80 నుంచి 90 శాతం పూర్తి చేశారు. కనుక విడుదల కచ్చితంగా ఉండక పోవడం అనేది ఉండదు. సలార్ 2 నేడు కాకుంటే మరికొన్ని రోజుల తర్వాత అయినా విడుదల ఉంటుంది.సలార్ 2 సినిమా 2026 ద్వితీయార్థంలో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. డ్రాగన్ సినిమా విడుదల తర్వాత రెండు నెలల సమయం తీసుకుని దర్శకుడు ప్రశాంత్ నీల్ సలార్ 2 ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. సలార్ 2 వంటి సినిమాలు ఎంతగా వెయిట్ చేయిస్తే అంతగా వెయిట్ పెరుగుతాయి. అందుకే సలార్ 2 ను కాస్త ఆలస్యంగా తీసుకు రావడం మంచిది అనే అభిప్రాయంతో ప్రశాంత్ నీల్ ఉండవచ్చు అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. సలార్ 2 మొత్తానికే క్యాన్సల్ అయ్యి ఉండవచ్చు అంటూ సోషల్ మీడియాలో కొందరు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం. ఖచ్చితంగా సలార్ 2 ఉంటుంది, అది మొదటి పార్ట్‌ను మించి ఉండటం మాత్రమే కాకుండా అంతకు మించి అన్నట్లు వసూళ్ల నమోదు చేయడం ఖాయం.

## చీరలో ఆకాంక్ష శర్మ యొక్క సొగసైన లుక్



## శ్రీజితా ఘోష్ ఒక ఆత్మీయ క్షణాన్ని పంచు కున్నారు



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com